RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:94 SUNDAY ,SEPTEMBER 13,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :94 ఆదివారం, సెప్టెంబర్ 13, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సహకారమే బ్రిక్స్ చోదకశక్తి




- సహకార స్ఫూర్తితోనే బ్రిక్స్ ముందుకు సాగుతోందన్న ప్రధాని మోదీ
- న్యూఢిల్లీలో జరుగుతున్న 18వ బ్రిక్స్ సదస్సులో నేతల భేటీ
- 'న్యూఢిల్లీ డిక్లరేషన్ 2026'కు ఏకగ్రీవంగా ఆమోదం
- ఐక్యత చాటుతూ వృక్షోత్సవంలో పాల్గొన్న ప్రపంచ నేతలు
- బ్రిక్స్ 20 ఏళ్ల వేడుకల సందర్భంగా రెండు పోస్టల్ స్టాంపుల విడుదల

తెలంగాణ పత్రిక :సహకార స్ఫూర్తితో ముందుకు సాగుతూ, మరింత సమ్మిళితమైన, సంపన్నమైన ప్రపంచాన్ని నిర్మించేందుకు బ్రిక్స్ సభ్యదేశాలు కట్టుబడి 2లో



## కొత్త పింఛన్ల పంపిణీకి ముహూర్తం ఫిక్స్ చేసిన సర్కార్..

**అప్పటినుంచే డబ్బులు.. సిద్ధంగా ఉండండి..**

తెలంగాణలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారా.. ఎప్పుడెప్పుడు అందుతాయా అని వెయిట్ చేస్తున్నారా.. అయితే గుడ్ న్యూస్..





## గణేష్ మండపాలకు ఉచిత కరెంట్

**సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ ఘనంగా ఏర్పాట్లు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి :వినాయక చవితి వేడుకల వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గణేష్ మండపాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని ప్రకటించారు. మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని చెప్పారు. వినాయక చవితి ఉత్సవాలకు భాగ్యనగరం ముస్తాబవుతోంది. సెప్టెంబర్ 14 నుంచి వినాయక చవితి సందడి మొదలు మిగతా2లో

## బీఆర్ఎస్ నేతలపై కేసులు

## మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది?



**బీఆర్ఎస్ నేతలపై కేసులపై కేటీఆర్ స్పందన**
**కేసులను కోర్టుల్లో ఎదుర్కొంటామని వెల్లడి**
**మిస్ ఇంగ్లాండ్ ఆరోపణలపై డీజీపీకి ప్రశ్న**
**తెలంగాణ పోలీసులు నిందితులను కాపాడుతున్నారా? అని నిలదీత**
**మిల్లా మ్యాగీ ఆరోపణలతో గతంలో రాజకీయ దుమారం**

తెలంగాణ పత్రిక :అసెంబ్లీ ప్రాంగణంలో ఇటీవల జరిగిన గందరగోళం నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటామని చెప్పారు. అయితే హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై ఏం చర్యలు తీసుకున్నారని రాష్ట్ర డీజీపీని ప్రశ్నించారు. "ఈ చెత్త కేసును మేం కోర్టుల్లో ఎదుర్కొంటాం. 2లో



## నిషేధిత భూముల జాబితా కొత్తగా వచ్చింది కాదు, గతంలో ఉన్నదే మంత్రి పొంగులేటి

**ఆ భూములను పొరపాటున 22ఏలో చేర్చారు**

**కొట్ల మంది వివరాలు విదేశీ సంస్థలో చేతిలో పెట్టారు**

**ధరణి పోర్టల్ అడ్డుపెట్టుకుని వేలాది ఎకరాలు చెరబట్టారు**

2

**ధరణి వల్ల కేసీఆర్ బంధువులు బాగుపడ్డారు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



## మనుషుల కంటే తెలివైనదిగా AI

### నియంత్రణ తప్పితే మానవాళికి ముప్పేనా..?

### AI తనను తాను మరింత మెరుగుపరుచుకుంటే?

### మరికొందరు Anthropic నిపుణులూ ఆందోళన

తెలంగాణ పత్రిక ప్రతినిధి: మనుషుల కంటే తెలివైన కృత్రిమ మేధ వ్యవస్థలను రూపొందించేందుకు టెక్ కంపెనీల మధ్య పోటీ నెలకొంటోంది. ఆ దిశగా ఆయా కంపెనీలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌పై కోట్లాది రూపాయలు ఖర్చు కోస్తున్నాయి. ఈ పరిణామాలపై Anthropic మాజీ ఉద్యోగి జో బెంటన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. AI తన సామర్థ్యాలను తానే మెరుగుపరుచుకునే స్థాయికి చేరుకుంటే, అభివృద్ధి వేగం మానవ నియంత్రణకు అందకుండా పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. AI రేస్‌లో భద్రత, పారదర్శకతకు టెక్ కంపెనీలు ప్రాధాన్యత ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు కృత్రిమ మేధ మిగతా2లో

## ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంతమయ్యాయి



**రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన కిషన్ రెడ్డి**
**ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు రక్షణశాఖ సమ్మతి తెలిపిందని వెల్లడి**
**డీపీఆర్, మాస్టర్ ప్లాన్ ప్రక్రియ త్వరగా ముగించాలని నిర్ణయించామన్న కేంద్ర మంత్రి**

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిపై 2లో

## 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తెలంగాణ లక్ష్యం



**హైదరాబాద్ లో వికేంద్రీకృత నగర పాలనను అందుబాటులోకి తెస్తున్నామన్న శ్రీధర్ బాబు**
**దీని కోసమే క్యూర్ యాక్ట్ 2026ను రూపొందించామని వెల్లడి**
**హైదరాబాద్ ప్రపంచ స్థాయి మెట్రోపాలిటన్ సిటీగా ఎదిగిందన్న మంత్రి**

తెలంగాణ పత్రిక :హైదరాబాద్ నగరంలో రాబోయే 20 నుంచి 30 ఏళ్ల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకృత నగర పాలనను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకోసమే ప్రత్యేకంగా 'క్యూర్ యాక్ట్- 2026' శాసనాన్ని 2లో

## 'ఢీ-10' డ్యాన్స్ షో విన్నర్ రాజు అరెస్ట్






12

## తెలంగాణలో ఆగని వానలు.. మరో వారం పాటు వర్ష సూచన

- తెలంగాణలో మరో వారం పాటు వర్షాలు కొనసాగింపు రానున్న 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్ష సూచన
- ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం శ్రీసీజనల్ వ్యాధులపై ప్రజారోగ్య శాఖ ప్రత్యేక హెచ్చరికలు జారీ
- హైదరాబాద్‌లోనూ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం



12

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# సహకారమే బ్రిక్స్ చోదకశక్తి: ప్రధాని మోదీ

ఐక్యతకు, ఉమ్మడి లక్ష్యాల సాధనకు ఈ వేదిక నిదర్శనమని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా బ్రిక్స్ దేశాల అధినేతలు భారత్ మండపంలో ఏర్పాటు చేసిన వృక్షోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసాతో పాటు ఇతర సభ్య, భాగస్వామ్య దేశాల నేతలు ప్రధాని మోదీతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం నేతలందరూ ఒకరి చేతులు మరొకరు పట్టుకుని సామూహిక చిత్రానికి (గ్రూప్ ఫొటో) పోజులిచ్చి, తమ ఐక్యతను చాటిచెప్పారు. సదస్సులో భాగంగా 'సమ్మిళిత ప్రపంచ పాలన, బహుపాక్షికతను బలోపేతం చేయడం' అనే అంశంపై చర్చలు జరిగాయి. ఈ భేటీలో "న్యూఢిల్లీ డిక్లరేషన్ 2026"ను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. బ్రిక్స్ కూటమి ఏర్పాటై 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రెండు ప్రత్యేక పోస్టల్ స్టాంపులను కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "ఈ డిక్లరేషన్ మన ఉమ్మడి సంకల్పానికి స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుంది. ఈ తీర్మానాలను సత్ఫలితాలుగా మార్చడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు.

# గణేష్ మండపాలకు ఉచిత కరెంట్ సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్

వినాయక చవితి వేడుకల వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గణేష్ మండపాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని ప్రకటించారు. మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని చెప్పారు. వినాయక చవితి ఉత్సవాలకు భాగ్యనగరం ముస్తాబవుతోంది. సెప్టెంబర్ 14 నుంచి వినాయక చవితి సందడి మొదలు కానుంది. ఈ నేపథ్యంలో శనివారం శాసనసభ ఆవరణలోని మండలి సమావేశ మందిరంలో హైదరాబాద్ మహానగరంలో గణేష్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ మహానగరంలో గణేష్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. గణేష్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని చెప్పారు. గణేష్ ఉత్సవాల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ నగరం ప్రశాంతంగా ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.రి గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు సాఫీగా సాగేందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలని కోరారు. ఈ ఉత్సవాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని నిర్వాహకులకు తెలిపారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గణేష్ ఉత్సవాలకు సంబంధించి గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామని చెప్పారు. నిర్వాహకుల సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి తానే సమీక్ష నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గణేష్ మండపాలకు అతిథులను ఆహ్వానించిన సందర్భాల్లో ఆ వివరాలను నిర్వాహకులు స్థానిక కమిషనరేట్ కు అందించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడంతో పాటు అనుకోని పరిణామాలు జరిగినప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు నిర్వాహకులు అందించే సమాచారం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎక్కడెక్కడ మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే సమాచారం అందిస్తే పోలీసులకు ట్రాఫిక్, బందోబస్తు నిర్వహణకు సులభంగా ఉంటుందని అన్నారు. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మలకు ఏర్పాట్లు చేసినట్లే గణేష్ నిమజ్జనాలకు అనుగుణంగా నిర్మాణ సమయంలోనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిమజ్జన ప్రక్రియ సాఫీగా సాగడానికి చెరువుల వద్ద చుట్టూ క్రేన్లను ఏర్పాటు చేయడానికి అనుగుణంగా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజారుద్దీన్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, నగర ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ), హైడ్రా కమిషనర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిషేధిత భూముల జాబితా కొత్తగా వచ్చింది కాదు, గతంలో ఉన్నదే మంత్రి పొంగులేటి

తెలంగాణ పత్రిక ప్రతినిధి:ధరణి పోర్టల్ అడ్డుపెట్టుకుని గత పాలకులు వేలాది ఎకరాలు చెరబట్టారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. 22ఏపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా బీఆర్ఎస్? అధినేత కేసీఆర్?పై తీవ్ర విమర్శలు గుప్పించారు.నిషేధిత భూముల జాబితా కొత్తగా వచ్చింది కాదని, గతంలో ఉన్నదేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూములను బలమున్నవాడు కొల్లగొట్టకుండా తెచ్చిన చట్టమని వివరించారు. 22ఏ నిషేధిత జాబితా భూముల అంశంపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా మంత్రి పొంగులేటి సుదీర్ఘంగా మాట్లాడారు. 1995లో ఘట్కేసర్ రైల్వేస్టేషన్ భూమిని కూడా ఒకరికి రిజిస్ట్రేషన్ చేశారన్న మంత్రి పొంగులేటి, అలాంటి అక్రమాలు మళ్లీ జరగొద్దనే నిషేధిత భూముల జాబితా తెచ్చారన్నారు. మళ్లీ కేసీఆర్? హయంలో 2016లో కొత్తగా జీవో 121 జారీ చేశారని చెప్పారు. జీవో 121 తీసుకువచ్చి చాలామంది రైతులను నిషేధిత జాబితాలో చేర్చారని ఆరోపించారు. తమ ప్రభుత్వం కొత్తగా నిషేధిత జాబితాలో ఒక్క ఎకరమూ చేర్చలేదని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ఆస్తుల పరిరక్షణే రెవెన్యూ సంస్కరణల లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

### ఆ భూములను పొరపాటున 22ఏలో చేర్చారు

నిషేధిత జాబితాలో ఉండకూడని భూములు కొన్ని ఆనాటి నుంచి ఉన్నాయని పొంగులేటి వివరించారు. బీఆర్ఎస్ హయాంలోనూ అదే కాపీని అప్‌లోడ్ చేశారన్నారు. దానిని అధికారులు ప్రింట్ తీసి మరోసారి అప్‌లోడ్ చేశారని వివరించారు. ఇక్కడే పొరపాటు జరిగిందని చెప్పారు. ఇది మొదటి నుంచీ జరిగిన పొరపాటని మంత్రి అసెంబ్లీలో వెల్లడించారు. ఉమ్మడి ఏపీ హయాం నుంచి వచ్చిన జీవోల ఆధారంగానే ఆ కాపీ రూపొందిందని పొంగులేటి గుర్తు చేశారు.

గతంలో కొన్ని భూములను ప్రభుత్వం విక్రయించడం, ప్లాట్లు చేసి ఇవ్వడం జరిగిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విక్రయించిన భూములను అధికారులు పొరపాటున 22ఏలో చేర్చారన్నారు. అధికారులు చేసిన పొరపాటును యుద్ధప్రాతిపదికన సరిదిద్దుతున్నామని చెప్పారు. నిషేధిత జాబితా నుంచి గతంలోనే తొలగిస్తూ ఇచ్చిన జీవో చూపితే వెంటనే తొలగిస్తున్నామన్నారు. ఒక్కరోజులోనే మ్యుటేషన్ చేయటం వల్ల ఎన్నో అక్రమాలు జరిగాయన్న పొంగులేటి, ధరణి పోర్టల్‌లో 80 మాడ్యూల్స్ పెట్టి పేద రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని మండిపడ్డారు. ఇప్పుడు భూభారతి చట్టంలో 80 మాడ్యూల్స్‌కు బదులు కేవలం 5 మాడ్యూల్స్ పెట్టామన్నారు దొరల పాలనలో పాసుపుస్తకాలు ఉండేవి కానీ, భూములు మాత్రం ఉండేవి కాదు. ధరణి చట్టం తెచ్చి తమ బంధువులు, రాజకీయ అనుచరులకు పాసుపుస్తకాలు ఇచ్చారు. భూమిలేకుండానే ఆ పాసుపుస్తకాలకు కోట్ల రూపాయల రైతుబంధు ఇచ్చారు. భూమిలేని వారికీ రైతుబంధు ఇచ్చి వేలకోట్లజ ప్రజాధనం కొల్లగొట్టారు. అసలు అసెంబ్లీ ఇక్కడ నిర్వహిస్తుంటే మాక్ అసెంబ్లీ ఎందుకు? అసెంబ్లీకి రాకుండా మాక్ అసెంబ్లీ పెట్టుకుని అక్కడ డ్రామాలు ఆడుతున్నారు"- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి

### కోట్ల మంది వివరాలు విదేశీ సంస్థలో చేతిలో పెట్టారు

కోట్ల మంది రైతుల వివరాలను విదేశీ సంస్థ అయిన టెరాసిస్ చేతిలో పెట్టారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. తాము అధికారంలోకి వచ్చాక, టెరాసిస్ సంస్థను తొలగించి కేంద్ర సంస్థ అయిన ఎన్ఐసీకి అప్పగించామన్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం 387 గ్రామాలకు నక్షలు లేవన్నారు. దాదాపు 125 ఏళ్ల తర్వాత గ్రామాల్లో సమగ్ర భూసర్వే చేపట్టామని పొంగులేటి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన గ్రామాల్లో ఇప్పటికే భూమి మొత్తం సర్వే చేసి రైతులకు పాసుపుస్తకాలు ఇచ్చామని తెలిపారు. వచ్చే ఏడాదిన్నరలోపు రాష్ట్రవ్యాప్తంగా భూసర్వే పూర్తి చేసి రైతులకు మేలు చేస్తామని స్పష్టం చేశారు.

### ధరణి పోర్టల్? అడ్డుపెట్టుకుని వేలాది ఎకరాలు చెరబట్టారు

ధరణి పోర్టల్‌ను గుప్పిట్లో పెట్టుకొని, గత పాలకులు అర్ధరాత్రి వేళ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలోని 2.49 కోట్ల ఎకరాలను తమ సొంత ఆస్తిలా గత పాలకులు భావించారని ఆక్షేపించారు. ధరణి పోర్టల్‌లో దొర్లిన తప్పులకు లక్షలాది రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పోర్టల్‌లో తప్పుల నమోదు వల్ల వందల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్‌కు లాక్ అనే సిస్టమ్ పెట్టి అందరి భూములపై నిఘా పెట్టారన్నారు.

# మనుషుల కంటే తెలివైనదిగా AI.. నియంత్రణ తప్పితే మానవాళికి ముప్పేనా..?

కృత్రిమ మేధ (ూా×) రంగంలో పోటీ రోజురోజుకూ తీవ్రంగా మారుతోంది. ప్రపంచంలోని ప్రముఖ ూా× కంపెనీలు మనుషుల కంటే మరింత శక్తివంతమైన, మేథో వ్యవస్థలను అభివృద్ధి చేసేందుకు పోటీపడుతున్నాయి. అయితే ఏఐ రంగంలో జరుగుతున్న ఈ అత్యంత వేగమైన అభివృద్ధిపై ఆ రంగంలో పనిచేసిన కొందరు నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆంత్రోపిక్ (ూాత్ప్రతీశీజూఅఎ) మాజీ ఉద్యోగి జో బెంటన్ (జీశివ దీవత్శీఅ) చేసిన వ్యాఖ్యలు ఏఐ విషయంలో నెలకొన్న ఆందోళనలను మరోసారి తెరపైకి తెచ్చాయి. బెంటన్ ఇటీవల ూాత్ప్రతీశీజూఅఎ సేఫ్టీ టీమ్ నుంచి వైదొలిగారు. ూా× కంపెనీలు మనుషుల కంటే చాలా తెలివైన 'సూపర్ ఇంటెలిజెన్స్' వ్యవస్థలను రూపొందించేందుకు పోటీ పడుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ పోటీ ఇదే వేగంతో కొనసాగితే భవిష్యత్తులో ూా× అభివృద్ధి అదుపు తప్పే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

### ూా× తనను తాను మరింత మెరుగుపరుచుకుంటే?

ప్రధానంగా 'రికర్సివ్ సెల్ఫ్ ఇంప్రూవ్‌మెంట్' అనే అంశంపై బెంటన్ ఆందోళన వ్యక్తం చేశారు. రికర్సివ్ సెల్ఫ్ ఇంప్రూవ్‌మెంట్ అంటే ూా× వ్యవస్థలు తమ సామర్థ్యాలను తామే మెరుగుపరుచుకుంటూ, మరింత అధునాతన ూా×లను రూపొందించే స్థాయికి చేరుకోవడం. అలాంటి పరిస్థితి ఏర్పడితే ూా× అభివృద్ధి ప్రస్తుతం ఉన్న వేగం కంటే ఎన్నో రెట్లు వేగం పుంజుకునే ప్రమాదముందని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్ని సందర్భాల్లో ూా× వ్యవస్థలు నియంత్రణలో లేకుండా పనిచేస్తే ప్రజలకు తెలియకుండానే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. అందుకే ూా× కంపెనీలు తమ సాంకేతిక పురోగతి, సేఫ్టీ సంఘటనలు, ప్రమాదాలకు దారితీసే ఘటనలపై మరింత పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.

### మరికొందరు ూాత్ప్రతీశీజూఅఎ నిపుణులూ ఆందోళన

ఏఐ విషయంలో బెంటన్ కంటే ముందు కూడా ఆ రంగానికి చెందిన కొందరు ఇదే రకమైన హెచ్చరికలు చేశారు. ూాత్ప్రతీశీజూఅఎతో పనిచేసిన మరో పరిశోధకుడు జాకబ్ కోక్స్‌న్ కూడా ూా× అభివృద్ధి విషయంలో భద్రతకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపిస్తూ ఆ సంస్థను వీడారు. ూా× కంపెనీలు స్వయం-మెరుగుదల సామర్థ్యం కలిగిన సూపర్‌ఇంటెలిజెన్స్ కోసం పోటీ పడుతున్నాయని ఆయన హెచ్చరించారుఅంతేకాకుండా ూాత్ప్రతీశీజూఅఎలో ూా× ఖశ్రీఅన్త్రఅఎవత్ విభాగానికి చెందిన ఈవన్ హుబింగెర్ కూడా సూపర్‌ఇంటెలిజెన్స్‌ను సురక్షితంగా నియంత్రించే విషయంలో ఇంకా స్పష్టమైన పరిష్కారం లేదని పేర్కొంటూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ూా× వల్ల మానవాళికి అత్యంత తీవ్రమైన ప్రమాదం ఏర్పడే అవకాశంపై ఆయన వ్యక్తిగతంగా 10 శాతానికి పైగా అంచనా వేశారు.

### ఏం చేయాలంటున్నారు?

ూా× కంపెనీలు తమ మోడళ్ల సామర్థ్యాల పెరుగుదల, సూపర్‌ఇంటెలిజెన్స్ దిశగా జరుగుతున్న పురోగతి, సేఫ్టీ లోపాలు, ప్రమాదాలు వంటి అంశాలపై మరింత సమాచారం బయటపెట్టాలని బెంటన్ సూచించారు. కనీస భద్రతా ప్రమాణాలను తప్పనిసరి చేయడంతో పాటు స్వతంత్ర సంస్థల ద్వారా ూా× వ్యవస్థలను పరీక్షించాలని కోరారు. అయితే ూా× మానవాళిని నాశనం చేస్తుందనే వాదన ప్రస్తుతం భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే ప్రమాదంపై చర్చ మాత్రమే. ప్రస్తుత ూా× వ్యవస్థలు మానవుల కంటే అన్ని రంగాల్లో తెలివైనవిగా మారిపోయాయని దీనర్థం కాదు. ూా× సామర్థ్యాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో భద్రత, నియంత్రణ, పారదర్శకతపై ముందుగానే దృష్టి పెట్టాలన్నదే ఈ పరిశోధకుల ప్రధాన ఆందోళనగా ఉంది.

# ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంతమయ్యాయి

ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిపై ఈరో ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఆయన చర్చించారు. ఈ భేటీలో ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ (జీఖూ) అభివృద్ధికి రక్షణ మంత్రిత్వ శాఖ సంపూర్ణ సమ్మతి తెలిపినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రాజెక్ట్ పురోగతిని వేగవంతం చేసేందుకు రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వాల నుంచి వచ్చే వారంలోగా ఒక్కో నోడల్ అధికారిని నియమించాలని నిర్ణయించినట్టు తెలిపారు. డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించామని చెప్పారు. గత ఏప్రిల్ 17న అధికారుల బృందం క్షేత్రస్థాయి స్థలాన్ని పరిశీలించి 2.75 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణానికి ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (×ూఖీ) వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూమిని సేకరించనుందని తెలిపారు.

## కొత్త పించన్ల పంపిణీకి ముహూర్తం ఫిక్స్ చేసిన సర్కార్

తెలంగాణలో కొత్త పించన్ల కోసం ఎదురుచూస్తున్నారా.. ఎప్పుడెప్పుడు అందుతాయా అని వెయిట్ చేస్తున్నారా.. అయితే గుడ్ న్యూస్.. కొత్త ఫించన్ల పంపిణీకి ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ఈ మేరకు అధికారులు ఈ నెలాఖరులోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నారుతెలంగాణలో కొత్త పించన్ల కోసం ఎదురుచూస్తున్నవారికి శుభవార్త. కొత్త పింఛన్ల పంపిణీకి రేవంత్ సర్కార్ ముహూర్తం ఖరారు చేసింది. దసరా కానుకగా కొత్త పింఛన్లను అందించనుంది. కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల నూతన పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అర్హుల నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించింది. లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా.. వీరిలో అసలైన అర్హులను ఎంపిక చేయాల్సి ఉంది. దరఖాస్తు చేసుకున్నవారి ఇంటికి అధికారులు నేరుగా వెళ్లనున్నారు. వారికి నిజంగా అర్హత ఉందా.. లేదా అనే వివరాలు పరిశీలించనున్నారు. ఈ నెలాఖరు వరకు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అనంతరం వచ్చే నెల తొలివారంలో అర్హులను ఎంపిక చేసి జాబితా సిద్ధం చేయనున్నారుదసరా నుంచి డబ్బులు పంపిణీ అర్హులైన వారికి దసరా నుంచి పించన్ సొమ్ము పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో అర్హులను ఎంపిక చేయడమే తరువాయి. ఈ నెలలోనే పరిశీలన పూర్తి చేసి పించన్ మంజూరు చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే క్షేత్రస్థాయి పరిశీలనలో జాప్యం, సర్టిఫికేట్ల జారీలో సమస్యలు తలెత్తడంతో ఆలస్యమైంది. ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుండగా.. సెప్టెంబర్ 15వ తేదీ వరకు గడువు పొడిగించింది. అయితే దివ్యాంగులు, డయాలసిస్, ఫైలేరియా, చేనేత, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళల అర్హతలను నిర్ధారించేందుకు పత్రాలు అవసరం. ఒంటరి మహిళలకు సంబంధించి విడాకుల డాక్యుమెంట్స్, కోర్టు ఉత్తర్వులతో పాటు ఏడాదిగా ఒంటరిగా ఉంటున్నట్లు ధ్రువీకరణ అవసరమవుతుంది. అలాగే వితంతువులు భర్త డెత్ సర్టిఫికేట్ సమర్పించాలి. అయితే భర్త చనిపోయి ఎక్కవకాలం అయితే సర్టిఫికేట్ పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి

## బీఆర్ఎస్ నేతలపై కేసులు.. మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది?

"ఈ చెత్త కేసును మేం కోర్టుల్లో ఎదుర్కొంటాం. కానీ హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సమయంలో మిస్ ఇంగ్లాండ్‌తో అభ్యంతరకరంగా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులపై ఆమె చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు ఏమయ్యాయి?" అని కేటీఆర్ ప్రశ్నించారు. నిందితులను తెలంగాణ పోలీసులు ఇంకా కాపాడుతున్నారా? దీనిపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వద్ద సమాధానం ఉందా? అని నిలదీశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. అసెంబ్లీ గేటు ముందు జరిగిన గందరగోళం నేపథ్యంలో ముఖ్యమంత్రి తన పోలీసులతో బీఆర్ఎస్ నేతలపై లైంగిక వేధింపుల కేసులు నమోదు చేయించడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని కేటీఆర్ ఆరోపించారు. 2025లో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించింది. ఈ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలంటూ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై ఆరోపించారు. "మేం పోటీలకు వచ్చామో, దేనికి వచ్చామో అర్థం కాలేదు. ఇవేం పోటీలు?" అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు ఎదురైన అసౌకర్యంతో మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి మ్యాగీ అర్థాంతరంగా వైదొలిగి ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయారు. స్వదేశానికి చేరుకున్న తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో రాజకీయ దుమారానికి దారితీశాయి. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. మ్యాగీ ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం సైతం సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామాలపై కేటీఆర్ ప్రశ్నలు సంధించారు.

## ధరణి వల్ల కేసీఆర్ బంధువులు బాగుపడ్డారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.

పదేళ్లలో కేసీఆర్ కుటుంబం, వాళ్ల బంధువులు మాత్రమే బాగుపడ్డారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రెవెన్యూ శాఖను కేసీఆర్ తనవద్దే ఉంచుకొని.. భూముల అక్రమాలకు పాల్పడ్డారు. భూములు కొల్లగొట్టేందుకే ధరణిని వాడుకున్నారు రాష్ట్రంలోని 2.49 కోట్ల ఎకరాలను తమ సొంత ఆస్తిలా గత పాలకులు భావించారు. దివాళా తీసిన విదేశీ సంస్థకు ధరణి పోర్టల్ నిర్వహణను అప్పగించారు. ధరణి పోర్టల్‌ను గుప్పిట్లో పెట్టుకొని అర్ధరాత్రి వేళ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. పోర్టల్‌లో దొర్లిన తప్పులకు లక్షలాది మంది రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగారు. వందల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.

## 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తెలంగాణ లక్ష్యం

హైదరాబాద్ నగరంలో రాబోయే 20 నుంచి 30 ఏళ్ల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకృత నగర పాలనను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకోసమే ప్రత్యేకంగా 'క్యూర్ (జఖ=జు) యాక్ట్- 2026' శాసనాన్ని రూపొందించినట్లు శాసనసభలో ఆయన వెల్లడించారు. నగర పరిపాలనను మరింత వేగవంతంగా, పారదర్శకంగా, ప్రజా సమన్వయంతో ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తీర్చిదిద్దడమే ఈ కొత్త చట్టం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ విజన్‌లో భాగంగా 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చాటిచెప్పారు. చార్మినార్ నుంచి హైటెక్ సిటీ వరకు, మూసీ తీరం నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు ప్రపంచ స్థాయి మెట్రోపాలిటన్ నగరంగా హైదరాబాద్ ఎదిగిందని మంత్రి కొనియాడారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (+జజ) ప్రధాన కేంద్రంగా మారిన హైదరాబాద్... రాష్ట్ర ఆర్థిక రంగానికి ప్రధాన గ్రోత్ ఇంజన్ అని గుర్తుచేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్‌డీపీ 10.7 శాతం వృద్ధితో రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని... ఇందులో క్యూర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలే సింహభాగం భాగస్వామ్యం వహిస్తున్నాయని ఆర్థిక గణాంకాలతో వివరించారు. ప్రస్తుతం నగరం ఔటర్ రింగ్ రోడ్డు వరకు వేగంగా విస్తరించిన నేపథ్యంలో మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఓఆర్ఆర్ పరిధికి ప్రత్యేక కార్యనిర్వాహక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, ప్రజా రవాణా, ట్రాఫిక్ నివారణ, చెత్త నిర్వహణ, వరదల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక శాఖలను ఒకే గొడుగు కిందకు తెచ్చి నగరపాలనను అంతర్జాతీయ ప్రమాణాలకు చేర్చడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

# 10 రూపాయల వడ్డీతో అప్పుల ఊబిలో ఆస్తులు.. కుటుంబాలు రోడ్డున

**-చట్టబద్ధతపై అధికారుల దృష్టి సారించాలి**

తెలంగాణ పత్రిక । ప్రత్యేక కథనం(నాగర్ కర్నూల్ జిల్లా)

డబ్బు అవసరం.. ఒక్కసారిగా ఎదురయ్యే ఆర్థిక ఇబ్బంది.. అత్యవసర వైద్యం.. పిల్లల చదువులు.. వ్యాపార అవసరాలు.. ఇలా కారణం ఏదైనా కావచ్చు. తక్షణం డబ్బు కావాల్సిన సమయంలో సరైన ఆర్థిక మార్గం కనిపించక కొందరు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తీసుకుంటున్నారు. అయితే ఇదే పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు అధిక వడ్డీలకు రుణాలు ఇస్తున్నారనే ఆరోపణలు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వినిపిస్తున్నాయి.ముఖ్యంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో వ్యవసాయ భూములు, ప్లాట్లను హామీగా లేదా తాకట్టు రూపంలో తీసుకుని అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చే వ్యవహారాలపై ప్రజల్లో చర్చ జరుగుతోంది. నెలకు రూ.10 వడ్డీ వంటి అధిక రేట్లకు రుణాలు ఇస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇలాంటి వ్యవహారాల్లో సంబంధిత చట్టాలు, లైసెన్సులు, రుణదాతల అర్హతలు, వడ్డీ పరిమితులు తదితర అంశాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.




**అప్పు తీర్చలేక.. ఆస్తులు కోల్పోయే పరిస్థితి.....**

అత్యవసర సమయంలో తీసుకున్న అప్పు మొదట చిన్న మొత్తంగానే కనిపించినా, అధిక వడ్డీ కారణంగా కాలక్రమేణా భారంగా మారుతోంది. వడ్డీ చెల్లించ డానికే మరో అప్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే కుటుంబం మొత్తం అప్పుల ఊబిలోకి వెళ్లే ప్రమాదం ఉంది. చివరకు భూమి, ప్లాట్ వంటి విలువైన ఆస్తులను కోల్పోయే పరిస్థితులు కూడా తలెత్తే అవకాశం ఉంది.ఇలాంటి ఆర్థిక ఒత్తిళ్లు కుటుంబ కలహాలకు, మానసిక వేదనకు, పిల్లల చదువులపై ప్రభావానికి, సామాజిక సమస్యలకు దారితీస్తున్నాయి. కొందరు ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు వ్యసనాలకు, ఇతర చెడు అలవాట్లకు లోనవుతు న్నారనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.

**అధిక వడ్డీ వ్యాపారంపై నిఘా అవసరం...**

ప్రజల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకుని ఎవరైనా చట్టవిరుద్ధంగా అధిక వడ్డీలకు రుణాలు ఇస్తున్నారా? వ్యవసాయ భూములు, ప్లాట్లను తాకట్టు పేరుతో తీసుకుంటున్నారా? రుణ లావాదేవీలకు చట్టబద్ధమైన పత్రాలు ఉన్నాయా? అనే అంశాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.అదే సమయంలో అత్యవసర ఆర్థిక అవసరాల్లో ప్రజలు కూడా నిబంధనలు తెలియని వ్యక్తుల వద్ద పెద్ద మొత్తంలో అప్పులు తీసుకునే ముందు జాగ్రత్త వహించాలి. రుణం, వడ్డీ, తాకట్టు, ఆస్తి పత్రాలకు సంబంధించిన అన్ని విషయాలను న్యాయ నిపుణుల సలహాతో స్పష్టంగా తెలుసుకోవాలి.ప్రజల ఆర్థిక బలహీనతను ఆసరాగా చేసుకుని కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టే పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలి. అధిక వడ్డీ రుణాల వ్యవహారాలపై చట్టపరమైన పరిశీలన, ప్రజలకు అవగాహన, అవసరమైన చోట కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

# త్రివేణిలో ముందస్తుగా గణనాథుడుకి పూజలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12

స్థానిక లక్ష్మీదేవి పల్లిలో గల త్రివేణి పాఠశాల లో ముందస్తుగానే జ్ఞానానికి ప్రతీక విఘ్నేశ్వర అయినటువంటి గణనాథుడి పూజలో భాగంగా గ్రీన్ గణేశా నినాదంతో ప్రకృతి పరిరక్షణ పరమార్థంగా విద్యార్థుల తల్లిదండ్రులు రూపొందించిన గణనాథుడి రూపాలు ఆకట్టుకున్నాయి.దీనిలో భాగంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా



పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ పర్యావరణ అనుకూలమైన గణనాథుడు విగ్రహాలు మట్టి ఆవు పేడ పచ్చి కొబ్బరి చిప్పలు కాగితం గుజ్జు వంటి సహజసిద్ధమైన సులభంగా కరిగిపోయే పదార్థాలతో తయారుచేయబడతాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ ప్రిన్సిపాల్ సూర్యనారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్,నేతాజీ,వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య,ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపురం డివిజన్‌లో రూ.40 లక్షలతో రోడ్ల అభివృద్ధి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12:

మహాదేవపురం డివిజన్‌లో రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టారు. సుమారు రూ.40 లక్షల సీఎంపీ ప్రత్యేక నిధులతో మూడు రహదారుల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కుత్బుల్లాపూర్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలను హనుమంత్‌రెడ్డి చొరవతో ఈ పనులు చేపడుతున్నట్లు స్థానిక నాయ కులు తెలిపారు. మహాదేవపురం డివిజన్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయం ఎదుట డబ్ల్యూ బ్లాక్‌లో ఒక రహదారితో పాటు రోడ్డు మేస్త్రి నగర్‌లో మరో రెండు



రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో రహదారులు దెబ్బతినడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొత్త రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిం చినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణం పూర్తయితే ఆయా ప్రాంతాల్లో వాహనదా రులు, స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగనున్నాయని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. అభివృద్ధి పనులకు సహకరి స్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# మట్టి వినాయకులనే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12:

పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు మట్టి వినాయకుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఎస్‌పీఆర్ గ్లోబల్ స్కూల్‌లో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ సిబ్బందికి మట్టి వినాయకులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పీఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ.. రసాయనాలతో తయారు



చేసిన విగ్రహాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి, నీటి వనరులకు నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు నీటి వనరులను కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను వినియోగించేలా అవగాహన కల్పించాలని, పర్యావరణహితమైన పండుగలను నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో నిరంతర సాధన చేస్తే ఉన్నత స్థాయికి ఎదగవచ్చు

**-క్రీడాకారులకు కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్ పిలుపు...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 12

క్రీడాకారులు చిన్న వయసు నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో నిరంతరం సాధన చేస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించవచ్చని కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్ అన్నారు. 12వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియ న్‌షిప్స్--2026 పోటీల నేపథ్యంలో నాగర్‌క ర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కల్వకుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్ నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 500 మందికి పైగా క్రీడాకారు లు సెలక్షన్స్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్, ఎక్సైజ్ సీఐ రవిచంద్ర రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త భీమ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ భీమ్ కుమార్ మాట్లాడుతూ.. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో క్రమశి క్షణ, సమయపాలన, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు జీవితంలో ముందుకు



సాగేందుకు ఎంతో దోహదపడతాయని తెలిపా రు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. తాను సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చానని, తన తండ్రి ఆటో డ్రైవర్‌గా పనిచేశారని సీఐ గుర్తుచేశారు. పాఠశాల దశలో తాను వాలీబాల్ క్రీడాకారుడిగా ఉన్నానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు జిల్లాస్థాయి సెలక్షన్స్ ఎంతో ఉపయోగపడతా యని అన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ జిల్లాలోని క్రీడాకా రులకు మెరుగైన వేదిక కల్పించేందుకు అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు.




క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరం సాధన చేస్తే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపా రు. సెలక్షన్స్‌లో పాల్గొన్న క్రీడాకారులను నిర్వాహ కులు ప్రశంసా పత్రాలతో అభినందించా రు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, పీడీలు ప్రసాద్, ప్రకాష్, షంషీర్ అలీ, నారాయణ, రాజేందర్, భారతి, రాధిక, సురేఖ, లలిత, తిరుపతమ్మ, సరస్వతి, కవిత, సైదులు, విజయ, స్వేరోస్ నాయకులు పోలే చంద్రశేఖర్, క్రీడాకా రుల తల్లిదండ్రులు జైపాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. క్రీడాభిమానులు, మాజీ క్రీడాకారు లు, కోచ్‌లు, పీఈటీలు, పీడీలు, అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ పురస్కారాలను అందుకున్న డాక్టర్ బాలు - రజని



కామారెడ్డి, సెప్టెంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో ఈ రోజు హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సహాయ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బాలు మరియు లింగంపేట్ మండల కేంద్రంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బుక్క రజని దంపతులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు - 2026 ను వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కాచం సత్యనారాయణ, యాదగిరిగుట్ట దేవాలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ గుండా మల్లయ్య గుప్త,పవన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవి గుప్త లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు డాక్టర్ బాలు,బుక్క రజని లు మాట్లాడుతూ ఈ అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులు కాచం సత్యనారాయణ గుప్తకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అయిపోయిందా ఉపాధ్యాయుడు కేవలం బోధననే కాకుండా విలువలను,సామాజిక సేవా దృక్పథాన్ని విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు.

# దశకొద్దీ పురుషుడు దానం కొద్దీ బిడ్డలు!

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి ,సెప్టెంబర్ 12,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పుణ్యం కొద్ది పురుషుడు, దానం కొద్దీ బిడ్డలూ' అనీ అంటుంది లోకం.ఇలా దానం యొక్కగొప్పతనాన్నిచెబుతారుదానం చేసినవారిలో ప్రము ఖులనీ చెబుతారు. దధీచి తన వెన్నెముకనే దానం చేశారు, ఇంద్రుని వజ్రాయుధం కోసం. బలి చక్రవర్తి 3 అడుగుల నేల కావాలంటే దానం చేసి పాతా ళానికెళ్ళేరుశిబి చక్రవర్తి తన తొడ మాంసం కోసి పావురాన్ని రక్షించడం కోసం ప్రయత్నం చేశారు, సరిపోకపోతే తానే సమర్పించుకోడానికి సిద్ధమ య్యారు. నేటి కాలానికీ ప్ర పంచంలో కలిగినవారు తమ సొత్తులో కొంత లేక అంతా దానం చేస్తూనే ఉన్నారు, స మాజ హితం కోసం. ఎవరికైనా కావలసింది పిడికెడు మెతు కులు బతికున్నపుడు, చస్తే తగలబెట్టడానికో పూడ్చి పెట్ట డానికో కావలసిన చోటు ఆర డుగుల నేల. ఎవరూ పోయే టపుడు కూడా ఏం పట్టుకు పోరు. అన్ని మతాలూ దానం చేయమనేచెబుతాయి. అపాత్రు లకు దానం చేయకూడదు. దానంతీసుకునేవారు మనకం టే తక్కువ వారనుకోవడం చాలా తప్పు,వారు, మనం దానం చేయడానికి వీలు క ల్పించినందుకుసంతసించాలి. కలిగినంతలో దానం చేయాలి, శక్తికిమించిదానంచేయకూడదు.కలిగినవారు దానం చే యకపోవడం తప్పు, కలగని వారు శక్తికి మించి దానం చేయడం తప్పు. దానం ఏ రూపంలోనైనా ఉండచ్చు, ఒక్క ధనమిస్తేనే దానం కాదు. దశదానాలంటారు. అన్నిటి లోనూ గొప్పదైనది అన్న దా నం. వెంటనే ఫలితమిచ్చి ప్రాణాన్ని నిలుపుతుంది, ఆ తరవాతది విద్యాదానం. చెప్పుకుంటూ పోతే చాలా ఉంది.

# నిరసనల సమయంలో సంయమనం పాటించాలి

**-ఎస్పీ రాజేష్ చంద్ర**



కామారెడ్డి, సెప్టెంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నిరసనలు ఆందోళనల సమయంలో ప్రతి పోలీసు సిబ్బంది సంయమనంతో వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించాలని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బందికి బందోబస్తు విధుల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఉన్నతాధికారుల వరకు బందోబస్తు విధులు కీలకమని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును గౌరవిస్తూనే శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పరిస్థితులను అదుపు చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. చేయదగినవి, చేయకూడని పనులపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. సోషల్ మీడియాలో నిర్ధారణ లేని సమాచారాన్ని నమ్మవద్దని, ప్రచారం చేయవద్దని, విధి నిర్వహణలో వృత్తి నైపుణ్యం ప్రదర్శించాలని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, గేమ్స్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. వాటికి అలవాటు పడితే ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలై ఆత్మహత్యలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. క్షణిక ఆకర్షణలకు లోనై కుటుంబ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, సహచర సిబ్బంది ఎవరైనా బెట్టింగ్‌లకు బానిసైతే వారిని ఆ ఊబి నుంచి బయటకు తీసుకురావాలన్నారుప్రజలతో మర్యాదగా, చట్టబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూదన్, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు సంతోష్ కుమార్, నవీన్ పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల తయారీలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు



**కామారెడ్డి , సెప్టెంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ కామారెడ్డి జిల్లా సదాశివనగర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. మట్టితో స్వయంగా అందమైన వినాయక విగ్రహాలను రూపొందిస్తూ విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయన రంగులతో తయారయ్యే విగ్రహాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని, అందుకే పర్యావరణహిత మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు ఆసక్తిగా మట్టిని ఆకృతులుగా మలుస్తూ గణేశుడి విగ్రహాలను తయారు చేస్తున్నారు. చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు సంప్రదాయ పద్ధతులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఉపాధ్యాయులు తెలిపారు. మట్టి విగ్రహాలను తయారు చేసి, వాటినే వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించాలని విద్యార్థులు ప్రజలకు సందేశం ఇస్తున్నారు. విద్యార్థుల ప్రతిభను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ఛాతీపై కత్తిపోట్లు రోడ్డు పక్కన వ్యక్తి దారుణ హత్య

**-అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభ్యం కేసు నమోదు చేసిన పోలీసులు**



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)**

మండల పరిధిలోని మర్కోడు – లొద్దిగూడెం గ్రామాల మధ్య రోడ్డు పక్కన దారుణం చోటు చేసుకుంది. ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండటం కలకలం రేపింది.మృతుడిని పూనం రామ్ నారాయణ గా గుర్తించారు. మృతదేహంపై ఛాతీ భాగంలో కత్తిపోట్లు, చేతికి తీవ్ర గాయాలు ఉన్నాయి. దీంతో గుర్తు తెలియని దుండగులు రాత్రి వేళ కత్తులతో దాడి చేసి హత్య చేసి ఉంటారని పోలీసులు, స్థానికులు అనుమానిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం.. మృతుడు నాలుగేళ్ల క్రితం లొద్దిగూడెంలో కొన్ని నెలలు నివసించాడు. అనంతరం గత మూడేళ్లుగా సుద్దరేవు గ్రామంలో కొమరం రామయ్య ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. దయ్యాలు పట్టిన వారికి తాయత్తులు, మంత్రాలు చేసేవాడని గ్రామంలో చెబుతున్నారు.ఘటనా స్థలానికి చేరుకున్న ఆళ్లపల్లి పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పూర్తి స్థాయి విచారణ చేపడతామని సీఐ సత్యనారాయణ,ఎస్సై ముత్తినేని సోమేశ్వర్ తెలిపారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నామని పేర్కొన్నారు.

## నిమజ్జనానికి అసౌకర్యం కలగకుండా బల్దియా, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేయాలి

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**



**రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబరు 12,తెలంగాణ పత్రిక.**

వినాయక నిమర్జనాలకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండ సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ అధికారులకు సూచించారు.రాజేంద్రనగర్ లోని పత్తికుంట చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లనుఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. నిమజ్జనం సాఫీగా జరిగేలా చెరువు వద్ద విద్యుత్ దీపాలు (లైటింగ్), బారికేడ్ల సదుపాయాలను అధికారులు ఎమ్మెల్యే కి వివరించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బల్దియా, పోలీస్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశించారు. పారిశుధ్య పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.భారీ సంఖ్యలో విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన భద్రతా చర్యలు, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కడ్తాల్‌లో కొనసాగుతున్న సుంకిరెడ్డి మెగా ఉచిత కంటి వైద్య శిబిరం







**-రెండో రోజు 800 మందికి పైగా హాజరు.. 520 మందికి కంటి పరీక్షలు**

**-290 మందికి ఉచిత కంటి అద్దాలు.. 26 మంది శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక**

**తెలంగాణ పత్రిక, కల్వకుర్తి ప్రతినిధి । సెప్టెంబర్ 12**

కడ్తాల్ పట్టణంలోని ఎంబీఏ గార్డెన్‌లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ, చెన్నై కంటి వైద్య నిపుణులతో నిర్వహిస్తున్న 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం రెండో రోజు కూడా విశేష స్పందనతో కొనసాగింది. కడ్తాల్ మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రెండో రోజు 800 మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా, 520 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 290 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయగా, కంటి శుక్లాల సమస్య ఉన్న 26 మందిని ఉచిత ఆపరేషన్లకు ఎంపిక చేశారు.

**వైద్య సేవలను పరిశీలించిన సుంకిరెడ్డి**

శిబిరాన్ని సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. శిబిరానికి వచ్చిన వారితో మాట్లాడి కంటి పరీక్షల ప్రక్రియ, వైద్యుల సూచనలు, అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. శంకర నేత్రాలయ వైద్య నిపుణులతో మాట్లాడి కంటి సమస్యలు, ఆపరేషన్లకు ఎంపికైన పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితుల కారణంగా పేద ప్రజలు కంటి వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు, కంటి శుక్లాల ఆపరేషన్లు, తదుపరి వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

**రెండు రోజుల్లో 1,400 మందికి పైగా హాజరు**

రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిబిరానికి ఇప్పటివరకు 1,400 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. వారిలో 870 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, 500 మందికి పైగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. 56 మందిని కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక చేశారు. "పేదోడి కళ్లలో వెలుగులు నింపడమే మా సేవా సంకల్పం. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సేవా కార్యక్రమాలకు భవిష్యత్తులోనూ మరింత ప్రాధాన్యత ఇస్తాం. ప్రజలకు అవసరమైన చోట, అవసరమైన సమయంలో అండగా నిలవడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం" అని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 16 వరకు ఉచిత కంటి పరీక్షలు, సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు అవసరమైన వారికి ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కడ్తాల్ మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవేందర్, రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు బాలయ్య గౌడ్, నరసింహ గౌడ్, ఫౌండేషన్ తల్లోజు రఘు, ఎగిరిశెట్టి లింగం, రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, కొండల్ యాదవ్, శ్రీపతి, శేఖర్, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై బిజెపి ధర్నా

**-బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ ఆధ్వర్యంలో**

**సెప్టెంబర్ 12, (తెలంగాణ పత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా**





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి గజసింగవరం గ్రామ స్టేజి వద్ద ధర్నా చేపట్టారు మండల ఏఈ అక్కడికి చేరుకొని సమస్య పరిష్కారానికి కృషి వస్తానని తెలపగా పోలీసులు అక్కడికి చేరుకుని ధర్నాను విరమింప చేశారు. అనంతరం మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించాలని కరెంటు కోతలు, లో–వోల్టేజ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి. ప్రభుత్వ అధికారులు యూరియా పై అదనపు చార్జీలు వసూలు చేయవద్దు అని చెప్పిన సొసైటీ నిర్వాహకులు యూరియా బస్తా పై 38 రూపాయలు అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు. వెంటనే అదనపు చార్జీలను వసూలు చేయకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతుల సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు రైతులకు సకాలంలో యూరియాను అందించాల న్నారు రైతుల సమస్యల పట్ల, హక్కుల కోసం రైతుల పక్షాన బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగుతుందని రైతుల పక్షాన ప్రతి ఒక్కరూ నిలబడాలని పిలుపుని చ్చారు ఈకార్యక్రమంలో ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సర్పంచ్ రాజిరెడ్డి బండ దేవయ్య కార్యదర్శులు స్వామి రాజు మహేష్ యాదవ్ నాయకులు వాజిత్ హుస్సేన్ సర్వోత్తమ్ రవీందర్ సత్యనారాయణ రాజు సంజీవ్ శ్రీశైలం యాదవ్ దేవేందర్ యాదవ్ రమేష్ చంద్రం యాదవ్ పూల్య నాయక్ శ్రీనివాస్ చారి శ్రీనివాస్ గౌడ్ నారాయణ దేవ గౌడ్ ఎల్లం నవీన్ సుదర్శన్ ఎల్లం దేవరాజ్ మల్లేష్ గౌడ్ రాజేష్ వెంకటేష్ రైతులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ








**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబరు 12**

కార్యక్రమము వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకొని 12.09.2026 నాడు సింగరేణి కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్రి విభాగం జనరల్ మేనేజర్ బి.సైదులు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి ప్రధాన కార్యలయం ప్రాజెక్ట్ ప్లానింగ్ బిల్డింగ్ నందు జనరల్ మేనేజర్(పిడపి) జి.దేవేందర్ దాదాపు 1000 మట్టి వినాయక ప్రతిమలను పవిత్రమైన మారేడు మొక్కలను ఉచితముగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్(పిడపి) జి.దేవేందర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా ఉండేందుకు, పర్యావరణాన్ని సురక్షితంగా ఉంచడానికి సహజసిద్ధమైన మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే పూజించాలని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి సామాజిక భాధ్యతగా పాటించాలని రానున్న భావి తరాలకు సస్యశ్యామల మైన ప్రకృతి ఉండేలా మన మందరం కృషిచేయాలని అన్నారు. జనరల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్ – ఫారెస్ట్రీ) సైదులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణ లో ముందు వరుస లో ఉంటుంది అని దీనిలో భాగముగా ప్రతీ ఏడాది వినాయక ప్రతిమలను ఉచితముగా పంపిణీ చేస్తుంది అని, ఈ ఏడాది పచ్చదనం పెంపొందించడం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడంలో భాగముగా వినాయక ప్రతిమ తో పాటు పవిత్రమైన మారేడు మొక్కలను కూడా పంపిణీ చేస్తుంది అని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగం అవ్వాలని కోరారు. "భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ -- సుస్థిర భవిష్యత్తు వైపు అడుగు" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్(పిడపి) జి.దేవే ందర్, జిఎం(ఎన్విరాన్మెంట్ – ఫారెస్ట్రీ) బి.సైదులు, జిఎం(ఎక్స్ప్లొరేషన్) పంకజ్ కుల్ శ్రేష్ఠ జిఎం(సర్వే) ఎన్.రాఘవేంద్ర రావు, జిఎం (ఎస్టేట్స్) జి.ఎస్.గోపాల రాజు, జిఎం(ఐడ పిఎం) ఎం.వి.నరసింహా రావు, ఎన్విరాన్మెంట్ ఉ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంధి, సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు.

# కక్షల నుంచి కలయిక వైపు

**-జాతీయ లోక్ అదాలత్**
**-శ్రీమతి ముక్తిద, జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

కామారెడ్డి, సెప్టెంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రజలకు త్వరితగతిన, సులభంగా తక్కువ ఖర్చుతో న్యాయం అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. కోర్టుల్లో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులను పరస్పర రాజీ, సఖ్యతా భావంతో పరిష్కరించేందుకు ఈ వేదిక ఎంతో ఉపయుక్తంగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం 6 లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేయబడి, వివిధ న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్, బ్యాంకు రికవరీ, కుటుంబ, వివాహ సంబంధిత ఇతర రాజీకి అనుకూలమైన కేసులను విచారణకు తీసుకున్నారు. ఇరు పక్షాల అంగీకారంతో కేసులను రాజీ మార్గంలో పరిష్కరించి, వారికి తక్షణ న్యాయం అందించబడింది. మొత్తంగా కేసులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయి. వీటిలో సివిల్ కేసులు , క్రిమినల్ కేసులు బ్యాంకు రికవరీ కేసులు, ఫ్యామిలీ మరియు మ్యారేజ్ సంబంధిత కేసులు కూడా గణనీయ సంఖ్యలో ఉన్నాయి. ఈ కేసుల పరిష్కారం ద్వారా సంబంధిత పక్షాలు సమయం, ధనం మరియు మానసిక ఒత్తిడిని ఆదా చేసుకోగలిగాయి. జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ సమావేశానికి ప్రిన్సిపల్ జిల్లా జడ్జి , ఛైర్పర్సన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి శ్రీమతి ముక్తిద ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ, లోక్ అదాలత్ అనేది ప్రజా న్యాయస్థానం లోక్ అదాలత్ వ్యవస్థ ప్రజలకు సత్వర న్యాయం అందించే అత్యంత సమర్థవంతమైన ప్రత్యామ్నాయ వివాద పరిష్కార వేదిక అని పేర్కొన్నారు. ముఖ్యంగా బ్యాంకు రుణ బకాయిలు, సివిల్ వివాదాలు, కుటుంబ కలహాలు,




ఆస్తి సంబంధిత తగాదాలు వంటి వివిధ అంశాల్లో లోక్ అదాలత్ ద్వారా ఇరు పక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. లోక్ అదాలత్ అవార్డు తుది తీర్పుగా పరిగణించబడుతుందని, దానిపై అప్పీల్‌కు అవకాశం ఉండదని వివరించారు. ఇరు పక్షాలకు సంతృప్తికరమైన పరిష్కారం లభించడం వల్ల కుటుంబ, సామాజిక మరియు వ్యాపార సంబంధాలు దెబ్బతినకుండా కాపాడబడతాయని చెప్పారు. బ్యాంకు డిఫాల్ట్ కేసుల విషయంలో బకాయి మొత్తాన్ని చెల్లించిన వెంటనే కేసు తుది పరిష్కారమై, లోక్ అదాలత్ అవార్డు జారీ చేయబడుతుందని వివరించారు. ఈ అవార్డు సాధారణ కోర్టు తీర్పుతో సమానమైన చట్టబద్ధత కలిగి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల ద్వారా ప్రజలకు కోర్టులకు వెళ్లకుండానే వివాదాల పరిష్కారం పొందే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, రాజీ మార్గంలో వివాదాలను పరిష్కరించడం వల్ల సమాజంలో శాంతి, సామరస్యం నెలకొంటాయని, కోర్టు వ్యాజ్యాల కారణంగా కలిగే ఆర్థిక మరియు మానసిక భారాలు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రజలు తమ వివాదాలను సఖ్యతా పూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్‌లను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. నాగరాణి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ, న్యాయ సేవాధికార సంస్థలు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌ల ద్వారా వేలాది మంది ప్రజలు న్యాయ ప్రయోజనాలను పొందుతున్నారని, ఈ విధానం న్యాయవ్యవస్థపై భారం తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కామారెడ్డి డా. సుర సుమలత గారు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. దీక్ష గారు, కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ, సూపరింటెండెంట్లు వెంకట్ రెడ్డి, చంద్రసేన్ రెడ్డి, వివిధ బ్యాంకుల అధికారులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, కక్షిదారులు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ నారాయణ గారు మాట్లాడుతూ, లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు యొక్క సహకారం తప్పకుండ ఉంటుంది అని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రజలకు న్యాయం మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందని, న్యాయ సేవలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతుందని అధికారులు తెలిపారు. ఫోక్సో బాధితులకు నష్ట పరిహారం అందజేత సమావేశంలో తరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు పోలీస్ స్టేషన్ నిజాం సాగర్ మరియు మాచారెడ్డి పరిధి లో ఉన్న పోక్సో బాధితులకు ఒకరికి రెండు లక్షలు రూపాయలు మరియు ఇంకొకరికి మూడు లక్షల రూపాయలు నష్ట పరిహారం అందజేశారు. ఆహారం మరియు నీటి వసతి ఏర్పాట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ముక్తిదా డి ఎల్ ఎస్ ఏ కామారెడ్డి కార్యదర్శి శ్రీమతి టీ నాగరాణి సమక్షంలో జాతీయ లోక్ అదాలత్‌కు హాజరైన కక్షిదారులు ప్రజలకు సుమారు 300 మందికి దాత జె. సాయి ప్రణీత్, ఆఫీస్ అసిస్టెంట్, డి ఎల్ ఎస్ ఏ కామారెడ్డి, పులిహోర అందజేశారు. రాజీ మార్గమే రాజమార్గం--లోక్ అదాలత్ ద్వారానే వేగవంతమైన, శాశ్వతమైన మరియు ఇరు పక్షాలకు లాభదాయకమైన పరిష్కారం సాధ్యమవుతుంది అని వక్తలు పేర్కొన్నారు

# బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ అండ

**-నాగరమేష్ ఆధ్వర్యంలో పరామర్శ, ఆర్థిక సాయం**

మంగపేట, సెప్టెంబర్ 12( తెలంగాణ పత్రిక ):

మంగపేట మండల పరిధిలోని మల్లూరు, కోమటిపల్లి గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలు బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్ శనివారం అండగా నిలిచారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. మల్లూరు గ్రామానికి చెందిన బత్తుల ఆదిలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసింది. ఆమె దశదిన కర్మల నిమిత్తం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పూజారి శ్రీను 25 కేజీల బియ్యాన్ని అందజేయగా,



స్థానిక నాయకులతో కలిసి బాడిశ నాగరమేష్ రూ. 5,000 ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. అదేవిధంగా, కోమటిపల్లి గ్రామానికి చెందిన ముద్దరబోయిన చంద్రమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె దశదిన కర్మల నిర్వహణ కోసం వారి కుటుంబానికి రూ. 5,000 అందజేశారు. ఈ సందర్భంగా బాడిశ నాగరమేష్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలకు, ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని పేర్కొన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నాయకులు స్వయంగా వచ్చి పరామర్శించి సాయం అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు పూజారి శ్రీను, మండల నాయకులు కుదురుపాక చిట్టిబాబు, దామోదర్, ఆనందం, సత్తార్ సఫీ, కృష్ణ, చంద్రకాంత్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీను, సోయం ఈశ్వర్, రూప భద్రయ్య, పాండ శ్రీను, కొమరం పుల్లారావు, యూత్ నాయకులు అజ్జు, నవీన్, కుమార్, సోషల్ మీడియా వారియర్ మునిగేలా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని.. డీఎస్పీ నాగేంద్ర చారి

**-మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టారు ఇందులో భాగంగా గంభీరావుపేట మండలం పోలీస్ స్టేషన్ కు చెందిన గణేష్ మండపాల నిర్వాహకులకు, ఉత్సవ కమిటీ సభ్యులతో శనివారం రోజున మండల కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘంలో డి.ఎస్.పి నాగేంద్ర చారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల ఏర్పాటు, భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, శబ్ద కాలుష్యం, నిమజ్జనం తదితర అంశాలపై పోలీసులు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు సమావేశంలో డి.ఎస్.పి నాగేంద్ర చారి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను మండల ప్రజలంతా సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు మండపాల వద్ద 24 గంటలూ కనీసం ముగ్గురు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూడాలని డి.ఎస్.పి





తెలిపారు. మండపాల వద్ద టపాకాయలు కాల్చరాదని స్పష్టం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని, మండపాల వద్ద డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. పోలీసు అధికారులు సూచించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని కోరారు. ఏదైనా సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా అవసరమైన ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి నాగేంద్ర చారి తోపాటు ఎల్లారెడ్డిపేట సిఐ ఒడేల వెంకటేష్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు

## యువత రాజకీయ ప్రలోభాలకు దూరంగా ఉండాలి

**-బండ జగన్మోహన్ రెడ్డి**

మంగపేట,సెప్టెంబర్ 12( తెలంగాణ పత్రిక ):



మంగపేట మండలం ఏటూరునాగారం నుంచి బ్రాహ్మణపల్లి వరకు ఉన్న ప్రధాన రహదారి అభివృద్ధికి రూ. 46 కోట్ల నిధులు మంజూరు య్యాయని, ప్రస్తుతం టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ ఉ ఆర్థిక చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక చొరవతో త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై యువత స్పందిస్తూ ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు ఇవ్వడం అభినందనీయమని, అయితే రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం రోడ్లపై నిరసనలు చేపడుతూ తమ భవిష్యత్తును పణంగా పెట్టవద్దని హితవు పలికారు. "ప్రశ్నించండి, సూచించండి, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి... కానీ రాజకీయ ప్రలోభాలకు లొంగి నిరసనల పేరుతో నష్టపోవద్దు" అని యువతకు పిలుపునిచ్చారు.

## జడ్పిహెచ్ఎస్ కమలాపురంలో ఘనంగా రక్తదాన శిబిరం

మంగపేట, సెప్టెంబర్ 12( తెలంగాణ పత్రిక ):



జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ మరియు జన విజ్ఞాన వేదిక (జెవివి) ములుగు జిల్లా కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 15 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు, జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు కోలగట్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ... "అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయంలో ఉన్న వారికి రక్తం అందించడం అంటే వారికి పునర్జన్మ నివ్వడమేనని" తెలిపారు. 'రక్తదాతలే ప్రాణదాతలు' అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, జెవివి హెల్త్ కన్వీనర్ మునిగాల రాకేష్ మాట్లాడుతూ... ప్రాణరక్షణ కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన దాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోలగట్ల నరేష్ రెడ్డి, మునిగాల రాకేష్, ముత్యాలుతో పాటు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 11 మోటార్ వాహన ప్రమాద కేసుల పరిష్కారం

**-బాధితులకు రూ.1,17,66,000/- పరిహారం మంజూరు**

కామారెడ్డి, సెప్టెంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో మొత్తం 11 మోటార్ వాహన ప్రమాద కేసులు రాజీ మార్గంలో పరిష్కరించబడ్డాయి. ఈ కేసుల్లో ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు గాయపడిన బాధితులకు కలిపి మొత్తం రూ.1,17,66,000/- (ఒక కోటి పదిహేడు లక్షల అరవై ఆరు వేల రూపాయలు) పరిహారంగా అవార్డు చేయబడింది. లోక్ అదాలత్ ద్వారా కేసులను సత్వరంగా పరిష్కరించడంతో బాధితులకు దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియ లేకుండా త్వరితగతిన పరిహారం అందే అవకాశం కలిగిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారులు తెలిపారు. ప్రజలు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకొని, పరస్పర అంగీకారంతో తమ వివాదాలను సత్వరంగా పరిష్కరించుకోవాలని అధికారులు సూచించారు.

## 'ఐసీయూ'లో రోడ్డు... జాగ్రత్త!

**-ప్రయాణికుల నరకయాతనపై వినూత్న నిరసన, ర్యాలీ**

మంగపేట, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):



"మా ఊరి రోడ్డు నడవడానికి కూడా వీలు లేకుండా 'ఐసీయూ'లో ఉంది ప్రయాణికులారా జాగ్రత్తగా వెళ్లండి!" అంటూ మండల కేంద్రంలో వందలాది మంది యువకులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. శనివారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారీ ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వ అలసత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగపేట నుండి బ్రాహ్మణపల్లి వరకు, అలాగే కమలాపురం నుండి ఏటూరునాగారం వరకు ఉన్న ప్రధాన రహదారిపై నిత్యం వందలాది ఇసుక లారీలు తిరగడంతో రోడ్డంతా పెద్ద పెద్ద గుంతలమయంగా మారింది. దీంతో ప్రయాణం తీవ్ర ప్రాణాంతకంగా మారిందని, నిత్యం నరకం చూస్తున్నామని యువకులు మండిపడ్డారు. మంగపేట సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ గంపోని గూడెం మన గ్రోమోర్ వరకు సాగింది. ర్యాలీ పొడవునా ప్లకార్డులు, ఫ్లెక్సీలు చేతబూని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ... అధ్వానంగా తయారైన రహదారి వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 'ఐసీయూ'లో ఉన్న ఈ రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టి, ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

తెలంగాణ పత్రిక



## దళిత బంధు పై కాంగ్రెస్ మోసం.. హామీలేవి



హుజురాబాద్, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):

అర్హులైన దళిత కుటుంబాలకు దళిత బంధు కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ హామీని విస్మరించిందని ఆరోపిస్తూ హుజురాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు.ఐహుజురాబాద్ నియోజకవర్గ జిల్లా నాయకులు బండ అశోక్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దీక్ష శిబిరాన్ని తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తామని చెప్పి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలోకి వచ్చాక దళిత బంధు పథకాన్ని పక్కన పెట్టిందని మండిపడ్డారు. రెండో విడత నిధులు ఎప్పుడు విడుదల చేస్తారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. మొదటి విడతలో లబ్ధి పొందని అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి వెంటనే దళిత బంధు ఇవ్వాలని, హుజురాబాద్ నియోజకవర్గంలో మిగిలిపోయిన లబ్ధిదారులను వెంటనే గుర్తించి సహాయం అందించాలని కోరారు. ఎన్నికల హామీని అమలు చేయడంలో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు బుర్ర నటరాజ్, సురేష్, సంతోష్ యాదవ్, దీటి శిరీష, రమేష్, జిల్లా నాయకులు యండి సల్మా, జంగ అపర్ణ, దసరి అంజలి, గౌతమి, రంగరవేణి, లక్ష్మణ్, శ్రీరాముల రమేష్, కుతాడి శ్రీనివాస్, బసవేణి రాజేందర్, అంబాల హరిష్ తదితరులు పాల్గొన్నారు.ఐ

## ఓటరు నమోదుపై అధికారుల ఫోకస్

-బూత్ లను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక

ఓటరు జాబితా సవరణలో భాగంగా అధికార యంత్రాంగం స్పీడ్ పెంచింది.మండలంలో శనివారం, ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్వో ఆర్. సురేష్ ప్రకటించారు. ఈ రెండు రోజులు అన్ని పోలింగ్ బూత్ లలో బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, కొత్త ఓటు కోసం ఫారం-6, తొలగింపులకు ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఇదిలా ఉండగా, శనివారం మండలంలోని పోత్తూరు, నరసక్కపేట, గాలి పెల్లి పోలింగ్ బూత్ లను ఎమ్మార్వో సురేష్ పరిశీలించారు. అదే క్రమంలో కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ , ఈఆర్వో శ్రీనివాస్ రెడ్డి ముస్కానిపేట, ఇల్లంతకుంట పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బూత్ లలో వసతులు, ఓటరు జాబితా పరిశీలన తీరును అడిగి తెలుసుకున్నారు.

## రమేష్ కుటుంబానికి శ్రీనివాస్‌గౌడ్ ఆర్థిక సాయం



పాపన్నపేట, సెప్టెంబర్ 12: (తెలంగాణ పత్రిక)

కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏడుపాయల శ్రీనివాస్‌గౌడ్ ముందుంటున్నారు. మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన కమ్మరికత్తి రమేష్ మృతి విషయం తెలుసుకున్న ఆయన శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి, సభ్యులను ఓదార్చారు. వారి కష్టకాలంలో అండగా ఉంటానని భరోసా ఇచ్చి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకున్న శ్రీనివాస్‌గౌడ్‌ను పలువురు అభినందించారు.కార్యక్రమంలో మంగలి సంతోష్, మల్కయ్య, సార దశరథ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్ రావు తీరుపై దేవులపల్లి యాదగిరి అభ్యంతరం

ఐ-అభివృద్ధి పనులు, విద్యుత్ సరఫరాపై రాజకీయ విమర్శలు తగవు

నంగునూరు, సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అడ్డుకుంటున్నారని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కోరారు. లేదంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం సిద్ధన్నపేటలోని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలు ఓట్లేసి ఎన్నుకున్న ప్రజాప్రతినిధిగా నియోజకవర్గంలోని సమస్యలపై దృష్టి సారించాల్సిన బాధ్యత హరీశ్ రావుపై ఉందన్నారు. గతంలో చేపట్టిన పలు అభివృద్ధి



పనులు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. వాటిని పూర్తి చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేగా ఆయనపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి విధానాలపై ప్రతిపక్ష నేతలు విమర్శలు చేయడం సహజమేనని తెలిపారు. అసత్య ఆరోపణలకు పరిమితం కాకుండా ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా స్పందించాలని యాదగిరి సూచించారు. విలువైన సమయాన్ని విమర్శలకు పరిమితం చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి వినియోగించాలని కోరారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా విషయంలోనూ బీఆర్ఎస్ చేస్తున్న ఆందోళనలను యాదగిరి తప్పుబట్టారు. రాష్ట్రంలో వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా జరుగుతున్నప్పటికీ, విద్యుత్ కోతలు విధిస్తున్నారంటూ తప్పుడు ఆరోపణలు చేస్తూ రైతుల పేరుతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ధర్నాలు నిర్వహించడం సరికాదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోనే ప్రత్యేకంగా విద్యుత్ కోతల సమస్య ఉందని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల సమస్యలను ఉపయోగించవద్దని కోరారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ మండల నాయకులు దాసరి కిషన్, కందికట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీల నియామకం

కామారెడ్డి ,సెప్టెంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఫోన్లో తన సందేశాన్ని ఇచ్చారు, పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో పట్టణంలోని 5,29, 30వ వార్డులకు నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, కామారెడ్డి లోని హసన్ ఫంక్షన్ హాల్, లో గూడెం శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐరేనీ సందీప్ ఆధ్వర్యంలో వార్డు నాయకులతో సమావేశం అనంతరం కమిటీల ఎన్నిక కార్యక్రమం నిర్వహించి కమిటీలను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, ప్రతి వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి



పరిష్కారానికి కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. నూతనంగా నియమితులైన వార్డు కమిటీ అధ్యక్షులు, నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు. పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఐరేనీసందీప్,



కామారెడ్డి వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ ,ఐజజ ఉపాధ్యక్షులు పండ్లరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, భూమని బాలరాజ్, కామారెడ్డి మండల అధ్యక్షులు, రాజా గౌడ్, బిక్కనూర్ మండలాధ్యక్షుడు, నరేందర్ రెడ్డి, గుడుగుల శ్రీనివాస్, సిరాజుద్దీన్, కౌన్సిలర్లు, అంజత్, మాజీ ద్, లడ్డు, అన్వర్ అహ్మద్, సిద్ధిక్, ఖదీర్, మసూద్ అలీ,పిల్లి మల్లేష్, రామ్ కుమార్ ,కోఆప్షన్ అలిబిన్ అబ్దుల్లా, ఎన్ ఎస్ యు ఐఅధ్యక్షుడు వెంకటేష్, గోనె శ్రీనివాస్, సురేష్, హనుమాన్ల రవి, ఎజాస్, మౌలు, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం....ఎస్సై సురేష్

మాడ్గులపల్లి//నల్గొండ//సెప్టెంబర్ 12:(తెలంగాణ పత్రిక):-

వినాయక చవితి పండుగ సందర్భంగా శాంతి భద్రతలు ప్రజల భద్రత పై పోలీస్ శాఖ పలు సూచనలు చేశారు. మాడ్గులపల్లి ఎస్సై సురేష్ యాదవ్ ఆదేశాల మేరకు మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాలలో వినాయకులు విగ్రహాలు ఏర్పాటు మరియు నిర్వహణ కార్యక్రమాలను శాంతియుతంగా నిర్వహించేందుకు మండపాలు కమిటీలు మరియు ప్రజలకు సంబంధించిన పోలీస్ వారు పలు సూచనలు చేశారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసే ప్రదేశంలో ట్రాఫిక్ ఎటువంటి అంతరాయం కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి అని చూచించారు. గణపతి మండపాల వద్ద ఏర్పాటు చేసే సౌండ్ సిస్టం కారణంగా చుట్టుపక్కల నివసించే



ప్రజలకు ఇబ్బంది కలగకుండా శబ్ద పరిమితులు పాటించాలి. వినాయక మండపాల వద్ద భక్తి పాటలు భజనలు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే నిర్వహిస్తూ అసభ్యకరమైన పాటలు నృత్యాలు వంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు రాత్రి 10గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లో సౌండ్ సిస్టం వినియోగించకూడదని అన్నారు. గణపతి నవరాత్రులు ప్రారంభమవుతున్న సందర్భంగా మండల ప్రజలకు ఎస్సై సురేష్ యాదవ్ మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్క గ్రామంలో వినాయక మండపాల కమిటీ వారు శాంతి పద్ధతులను కాపాడాలి పోలీసు వారికి సహకరించాలని వారు కోరారు. మండపాల వద్ద ఎలాంటి ఆటంకాలు కలిగిన గొడవలు జరిగిన పోలీసు వారికి వెంటనే సమాచారాన్ని అందించాలని వారు అన్నారు.

# సీతారాం ఏచూరి జీవితం త్యాగాలమయం...జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 12:(తెలంగాణ ప్రతినిధి):-

మానవ జాతి బానిసత్వం నుండి పెట్టుబడిదారీ కబంధహస్తాల నుండి విముక్తి చెందాలని అందుకు మార్క్సిజమే హోదాకారి అని నమ్మిన ప్రపంచ మేధావి సీతారాం ఏచూరి జీవితం త్యాగాల మాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ సోషలిజమే మానవాళి విముక్తికి దోహదకారి అని కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతాన్ని పునికి పుచ్చుకున్న ప్రపంచం మెచ్చిన కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి అని సీపీఐ(ఎం) రాష్ట్ అన్నారు. దేశంలో మతోన్మాద శక్తులు పెరగకుండా లౌకిక తత్వానికి హాని కలగకుండా పోరాటాలకు ఆయన రూపకల్పన చేశారని తెలిపారు. పార్లమెంట్లో సభ్యుడుగా ఎన్నికై ప్రజావాణిని వినిపించిన గొప్ప నాయకుడని అన్నారు. నేటి పాలకులు ఆయన రూపొందించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ఎండగట్టాలని వారు కోరారు. కమ్యూనిస్టు పార్టీ నుండి దేశ ప్రతినిధిగా అనేక అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని కమ్యూనిజం విశిష్టతను ప్రపంచానికి చాటాడని ఆయన తెలిపారు. పార్లమెంట్లో ఏ చూరి ఉండాలని అందుకు తమ పార్టీ నుండి ఎన్నిక చేస్తావని కాంగ్రెస్



అధిష్టానం చెప్పినప్పటికీ దాన్ని త్రుణప్రాయంగా భావించి వదిలివేసిన మహా వ్యక్తి అని ఆయన వివరించారు. వర్తమాన పరిస్థితులను ఆకలింపు చేసుకొని వాటికి తగ్గట్టుగా ఉద్యమాలు చేపట్టడం జరిగిందని ఆయన బాటలో కార్యకర్తలు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బి కార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, రవి నాయక్, పట్టణ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, సిఐయు టి తిరుపతి రామ్మూర్తి, సిపిఎం నాయకులు జీవీ రెడ్డి, రమేష్, రామకృష్ణ, టాప్రా నాయకులు కేశవులు రెడ్డి, ల్యాబ్ సిఐటి నాయకులు శ్రీనివాసరావు, వేణు, బుడిగ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆపరేటర్ ను గదిలో నిర్బంధించిన రైతులు

-కొండంరాజుపల్లి సబ్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

నంగునూరు, సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక):

విద్యుత్ కోతలకు నిరసనగా కొండంరాజు పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద శనివారం రైతులు నిర్వహించిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజుపల్లి సబ్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. నంగునూరు - గట్లమల్యాల- ఖాతా రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ కోతలను నిరసిస్తూ నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలపై విద్యుత్



శాఖ ఏఈకి వినతిపత్రం అందించేందుకు నాయకులు, రైతులు సుమారు 40 నిమిషాల పాటు వేచి చూశారు. ఏఈ మారుతి అక్కడికి రాకపోవడంతో నాయకులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్ స్టేషన్ ఆపరేటర్ నరేశ్ ను కొంతసేపు గదిలో నిర్బంధించారు. దీంతో అక్కడ ఉద్రిక్త



పరిస్థితులు ఏర్పడ్డాయి. అనంతరం లైన్ ఇనస్పెక్టర్ రాములు అక్కడికి చేరుకోవడంతో ఆయనకు నాయకులు, రైతులు వినతిపత్రం అందజేశారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

# ప్రజా ఉద్యమాల ధృవతార కామ్రేడ్ సీతారాం ఏచూరి

-వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

-సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

కామారెడ్డి ,సెప్టెంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారత కమ్యూనిస్టు ఉద్యమంలో తనదైన ముద్ర వేసిన మహోన్నత నాయకుడు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన యోధుడు, ప్రముఖ మేధావి, సీపీఐ(ఎం) అఖిల భారత పూర్వ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి భారతదేశంలో వామపక్ష ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ అంచెలంచెలుగా జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. దేశంలో



సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, కార్మికులు, రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడారని తెలిపారు. పార్లమెంటరీ వ్యవస్థపై లోతైన అవగాహనతో ప్రజా సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విస్తృత ప్రజా ఐక్యత కోసం కృషి చేశారని అన్నారు. సీతారాం ఏచూరి గొప్ప రాజకీయ నాయకుడే కాకుండా.. మార్క్సిస్టు సిద్ధాంతంపై లోతైన అవగాహన కలిగిన మేధావి, అద్భుతమైన వక్త, రచయిత అని కొనియాడారు. విభిన్న రాజకీయ పార్టీలతో ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల ఐక్యత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ప్రజల కోసం పోరాడే ప్రతి ఉద్యమంలో సీతారాం ఏచూరి ఆలోచనలు, సిద్ధాంతాలు, పోరాట స్ఫూర్తి మనకు మార్గదర్శకంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని, కార్మికులు, రైతులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కామ్రేడ్ సీతారాం ఏచూరి అమర్ రహే! సీతారాం ఏచూరి ఆశయాలు వర్ధిల్లాలి! ప్రజా ఉద్యమాలు వర్ధిల్లాలి! ఈ కార్యక్రమంలో సిపిఎం కామారెడ్డి జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు కొత్త నరసింహులు, నారాయణ ప్రవీణ్ మాసయ్య రవి వార్డ్ మెంబర్ ఎల్లవ్వ శ్యామల రమణ సిద్ధవ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక పాఠశాల పరిరక్షణ చట్టం తీసుకురావాలి

-ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్

-ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు వేడుక

పాలకుర్తి/జనగామ,సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక):

తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు వేడుకను శనివారం జనగామ--సూర్యాపేట రోడ్డు లోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 60 పాఠశాలల నుంచి ఎంపికైన 120 మంది ఉత్తమ ఉపాధ్యా యులకు అవార్డులు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ట్రస్మా కార్యవర్గం మాట్లాడుతూ. .విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, ప్రతిభా వికాసం, భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి, వారిని మరింత ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సదుల మధుసూదన్ మాట్లాడుతూ, భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించు కుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని,



విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే అత్యంత బాధ్యతా యుతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని పేర్కొన్నారు. ప్రభుత్వం పరిమిత సంఖ్యలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తుండగా, జనగామ జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో ఒకే వేదికపై 120 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం అభినందనీయమని అన్నారు. ఉపాధ్యాయుల భద్రత, వృత్తిపరమైన హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని సదుల మధుసూదన్ డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ ఒత్తిళ్లు, సమస్యలను దృష్టిలో ఉంచుకుని "పాఠశాల పరిరక్షణ చట్టం" రూపొందించి చట్టసభలో ప్రవేశపెట్టాలని కోరారు. ఇందుకు సంబంధించిన 16 పేజీల ముసాయిదాను ఇప్పటికే సిద్ధం చేసి సంబంధిత వర్గాలకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కార్యదర్శి రాపాక విజయ్, కోశాధికారి పి. ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర సలహాదారు ఈ. ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి పి. రాఘవేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎన్. రామ్ రెడ్డి, మల్లేశం తదితరులతో పాటు, 60 పాఠశాలల కరస్పాండెంట్లు, యాజమాన్య ప్రతినిధులు, 120 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాలి

-గ్రామాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ం పరిశీలించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్

కామారెడ్డి ,సెప్టెంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లామహ్మద్‌నగర్ మండలం బురుగుల్, గునుకుల్ గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జుక్కల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బురుగుల్, గునుకుల్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల నంబర్లు 238, 241లో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. మహ్మద్‌నగర్ తహసీలార్‌తో కలిసి ఎస్ఐఆర్ పనుల పురోగతిని సమీక్షించారు. గునుకుల్ గ్రామంలో ఓటర్ల నుంచి సమర్పించిన సంబంధిత పత్రాలను పరిశీలించి, వివరాల నమోదు మరియు పత్రాల పరిశీలన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో, నిష్పక్షపాతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల వివరాల పరిశీలన,



దరఖాస్తుల స్వీకరణ, సంబంధిత పత్రాల పరిశీలన తదితర ప్రక్రియలను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా పూర్తి చేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వివరాల నమోదు లేదా పత్రాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పేర్లను గుర్తించి, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఓటర్లు సమర్పించాల్సిన పత్రాలు, దరఖాస్తులపై వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. అనంతరం బురుగుల్ గ్రామంలోని టీకాల కేంద్రాన్ని కూడా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ సందర్శించి, అక్కడ అందుతున్న సేవలు, కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్‌నగర్ తహసీల్దార్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



పాపన్నపేట, సెప్టెంబర్ 12:(తెలంగాణ పత్రిక)



అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు. ..కొత్తపల్లి గ్రామానికి చెందిన గుడ్డింగారి రాజు(25) ఆటో డ్రైవర్ గా పని చేస్తు జీవిస్తున్నాడు.కాగా శుక్రవారం ఉదయం సమయంలో పని ఉందని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు శుక్రవారం రాత్రి సమయంలో శానాయిపల్లి శివారులో రోడ్డుపై తలకు గాయాలతో పడి ఉన్నాడు.అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని పరిశీలించారు.రాజును ఎవరైనా హత్య చేసి ఉంటారా లేదా ఏదైనా వాహనం ఢీ కొట్టిందా అనేది తెలియాల్సి ఉంది.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తండ్రి సిద్ధిరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ఈ గుర్తింపు మరింత బాధ్యత పెంచింది వెంకటేష్

ఓదెల సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక



విద్యా వ్యవస్థలో సాంకేతిక సేవలు అందిస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లు – ప్రజా ప్రభుత్వంపై ఆశాభావం వ్యక్తం చేశారు శుక్రవారం జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మహోత్సవంలో నాకు ఈ గుర్తింపు మరింత బాధ్యత పెంచిందని ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ డబ్బేటా వెంకటేష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా శనివారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్యా వ్యవస్థ బలోపేతానికి సమగ్ర శిక్షా పరిధిలో ఎంఐఎస్ కోఆర్డినేటర్లు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు మాపై మరింత బాధ్యత పెరిగిందని దీన్ని తప్పకుండా నెరవేరుస్తామని పేర్కొన్నారు ప్రతి పాఠశాల స్థాయి నుండి మండల, జిల్లా కార్యాలయాల వరకు విద్యా సమాచార సేకరణ, విద్యార్థుల యు-డైస్ నమోదు, మౌలిక వసతుల మూల్యాంకనం మరియు డిజిటల్ గవర్నెన్స్ అమలులో తమ వంతు బాధ్యతగా పని చేస్తున్నామన్నారు. విద్యాశాఖ బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ పథకాల అమలుకు తమ డిజిటల్ డేటానే ప్రాతిపదిక అవుతుండటం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లు దశాబ్ద కాలంగా నమ్మకమైన సేవలు అందిస్తున్నామని, ప్రజా ప్రభుత్వంపై పూర్తి నమ్మకంతో ఉన్నామని తెలిపారు.

## తెలంగాణ శ్రీనివాస్ ల సేవ సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

జగిత్యాల, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల ఏరియా హాస్పిటల్ ఓల్డ్ బస్టాండ్ బ్లడ్ బ్యాంక్ జగిత్యాల పట్టణ శ్రీనివాస్ ల పేరుగల వారిపై రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శ్రీనివాస్ లను ఆదర్శంగా తీసుకొని పలువురు రక్త దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ నీలారపు శ్రీనివాస్ ప్రవీణ్ అధికారులకు తెలంగాణ శ్రీనివాసల సేవ సమితి చైర్మన్ ఫౌండర్ వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల శ్రీనివాస్, పాక శ్రీనివాస్, సూర శ్రీనివాస్, రాజేష్ శ్రీనివాస్ రక్త దానం చేసిన శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## 12 సంవత్సరాల సేవకు పూర్తిస్థాయి గౌరవం దక్కింది ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులకు ధన్యవాదాలు

ఓదెల సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక



విద్యా వ్యవస్థలో గత 12 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లుగా, చిత్రలేఖన ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న తమను గుర్తించి, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించినందుకు మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులకు పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కలవల సంజీవ్ మరియు క్యాతం లింగమూర్తి ఈ సందర్భంగా ఇరువురు మీడియాతో మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాలుగా విద్యా రంగంలో భాగస్వాములుగా ఉంటూ వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు చిత్రలేఖనంతో పాటు సృజనాత్మకత, కళా నైపుణ్యాలను పెంపొందించే విధంగా తమ వంతు సేవలు అందిస్తున్నామని తెలిపారు. పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేస్తున్న తమ సేవలను కూడా గుర్తించి, ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తమను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేసి అభినందించడం తమ సేవలకు లభించిన ప్రత్యేక గుర్తింపుగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

# ఆలయాల్లో భక్తుల పూజలు

-అన్నదానం చేసిన సర్పంచ్



ముధోల్: 12సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని అష్ట గ్రామంలో శివాలయం, రామాలయం,హనుమాన్ మందిర్, మహాలక్ష్మి పోచమ్మ ఆలయాల్లో భక్తులు శనివారం పూజలను నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. శ్రావణ మాసంలో శనివారంతో పూర్తి కావడంతో సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలను చేపట్టి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణ మాసంలో శని, సోమవారాల్లో నిత్యం గ్రామంలోని ఆలయాల్లో భజన కార్యక్రమాలు చేశారు. దీంతో సర్పంచ్ మాట్లాడుతూ.. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండి గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సావిత్ర కోటయ్య, గ్రామస్తులు సట్ల గంగా ప్రసాద్, బ్రహ్మం భజన మండలి, మహిళ భజన మండలి భక్తులు పాల్గొన్నారు.

# ఆర్చరీలో స్వర్ణ పథకం సాధించిన క్రీడాకారుని సన్మానించిన సర్పంచ్ ఐరేని నర్సయ్య



కామారెడ్డి ,సెప్టెంబర్ 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆర్చరీ క్రీడలో స్వర్ణ పథకం సాధించిన ఎం అనుదీప్ ను శనివారం కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని గడికోటలో సర్పంచ్ ఐరేని నరసయ్య, ఆర్చరీ జిల్లా అధ్యక్షుడు తీగల తిరుమల గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 6న కొల్లూరు లోని ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో పోటీలు నిర్వహించగా అట్టి పోటీల్లో ప్రతిభ చాటి అనుదీప్ రికర్వ్ పురుషుల విభాగంలో స్వర్ణపాతకం సాధించారని తెలిపారు. జాతీయస్థాయి పోటీలో అక్టోబర్ 21 నుంచి 23 వరకు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి మోహన్ రెడ్డి, సలహాదారులు పిన్నం రామచంద్రం, ఆర్చరీ కోచ్ ప్రతాప్ దాస్, విండో డైరెక్టర్లు రాములు నంబర్ రాములు మహమ్మద్ శివరాం మందిర్ ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండ అంజశీ, ఎల్లం నయీమ్, ఆర్చరీ నేషనల్ క్రీడాకారుని కదిరే సింధుజ, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మట్టి వినాయకుల విగ్రహల పంపిణీ



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 12:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా అందజేసే కార్యక్రమాన్ని మిర్యాలగూడ మున్సిపాలిటీ చేపట్టింది. ప్రజలు మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకటేష్, మున్సిపల్ అధికారులు. కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కురిసిన వర్షం.. అన్నదాతల్లో ఆనందం

-సోయా పంటకు అనుకూలంగా వర్షం



ముధోల్:12సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలం కేంద్రంతో పాటు మండల ంలోని ఆయా గ్రామాల్లో శనివారం కురిసిన వర్షంతో అన్నదాతల్లో ఆనందం వెల్లివిరిసింది. గత కొన్ని రోజులుగా వర్షం పత్తా లేకపోవడంతో సోయా, పత్తి రైతులు పంటల కోసం పెట్టిన పెట్టుబడులు వస్తాయో రావో అని ఆందోళనకు గురయ్యారు. వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతుల పంట పొలాలకు ఈ వర్షం ఊపిరి పోసినట్లయింది.సోయా ఎండి పోయే దశకు రావడంతో ..పంటలకు అవసరమైన సమయంలో వర్షం పడటంతో పంటలకు మేలు జరుగుతుంద న్నారు. వరుణుడు కరుణించడంతో తమకు ఎంతో ఊరట లభించిందని అన్నదాతలు సంతోషం వ్యక్తం చేశారు.

# సేవా సంకల్ప్ అభియాన్ ను విజయవంతం చేయాలి

-ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా 9 సేవా కార్యక్రమాలు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12 కరీంనగర్ జిల్లా శంకరపట్నం



భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 25 సంవత్సరాల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించు కొని, ఆయన జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా 9 సేవా కార్యక్రమా లకు పార్టీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాల నిర్వహణపై శంకరపట్నం మండలంలోని లక్ష్మిప్రసన్న గార్డెన్ లో సేవా సంకల్ప్ అభియాన్ మండల కార్యశాల మండల పార్టీ అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు కనమల్ల గణపతి హాజరై, సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా చేపట్టాల్సిన 9 సేవా కార్యక్రమాల ఉద్దేశ్యం, ప్రాధాన్యతను వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతి కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, వంకాయగూడెం సర్పంచ్ వెన్నెం మల్లేష్, నాయకులు దొంగల రాములు, దాసారపు నరేందర్, నిమ్మశెట్టి సంపత్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, మందాడి జగ్గారెడ్డి, బోడ తిరుపతి రెడ్డి, బొజ్జ సాయిప్రకాష్, చుక్కల శ్రీకాంత్, బిజిలి సారయ్య, కునారపు శ్రీనాథ్, గుర్రం శ్రీనివాస్, పంజాల అనీల్, పోతునూరి రాజు, వడ్లకొండ రాజేందర్, దాసారపు సంపత్, గూళ్ళ రాజు, మెడిశెట్టి రాజేష్, తిరుపతి రావు, నూనె శ్రీనివాస్ లతోపాటి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, బిజేపి నాయకులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం ముగింపు వేళ హస్నాబాద్‌లో భక్తి సందడి

-భక్తి గీతాలతో ఆకట్టుకున్న చౌదర్పల్లి భజన బృందం

కొడంగల్ సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక:



హస్నాబాద్ గ్రామంలో శ్రావణమాసం చివరి రోజు సందర్భంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించిన భజన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. శ్రావణమాసం ముగింపు సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక భజన కార్యక్రమానికి బొంరాస్‌పేట్ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన భజన బృందం హాజరై భక్తి గీతాలు, ఆధ్యాత్మిక భజనలు ఆలపించింది. బృంద సభ్యుల భజనలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగగా, గ్రామస్థులు భక్తిభావంతో కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందూ సంప్రదాయంలో శ్రావణమాసానికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. ఈ మాసంలో భక్తులు భగవంతుడిని స్మరిస్తూ ప్రత్యేక పూజలు, వ్రతాలు, భజన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రావణమాసం చివరి రోజున కూడా భక్తి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా నెల రోజుల పాటు కొనసాగిన ఆధ్యాత్మిక భావనకు ఘనంగా ముగింపు పలికినట్లయింది. హస్నాబాద్‌లో నిర్వహించిన ఈ భజన కార్యక్రమం కూడా భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. చౌదర్పల్లి గ్రామానికి చెందిన భజన బృందం గ్రామీణ ప్రాంతాల్లో భజన సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటోంది. భజన అనేది కేవలం పాటలు పాడే కార్యక్రమం మాత్రమే కాకుండా భక్తిని పెంపొందించడంతో పాటు ప్రజలను ఒకచోట చేర్చే ఆధ్యాత్మిక సాధనగా నిలుస్తోంది. భజనల ద్వారా భక్తి భావనతో పాటు మన పూర్వీకుల నుంచి వస్తున్న సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు, సంస్కృతి ప్రజల్లో కొనసాగుతున్నాయి. హస్నాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో చౌదర్పల్లి బృందం సభ్యులు భక్తి శ్రద్ధలతో పాల్గొని తమదైన శైలిలో భజనలు ఆలపించారు. భక్తి గీతాల సమయంలో గ్రామస్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామాల్లో భక్తి వాతావరణం నెలకొనడంతో పాటు యువతలోనూ సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చౌదర్పల్లి భజన బృందం పంతులు మల్లేశం, రాజారం రెడ్డి, ఈ. వెంకటయ్య, కుమ్మరి పుల్లప్ప, నర్సయ్య, మేస్త్రీ వెంకటయ్య, మొగులయ్య, నవీన్, దశరథ్, సంజీవ్, నర్సింహులు, ఈ. పర్శు పాల్గొన్నారు. భక్తులు, గ్రామస్థుల సహకారంతో కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. శ్రావణమాసం ముగింపు సందర్భంగా హస్నాబాద్‌లో జరిగిన ఈ భజన కార్యక్రమం గ్రామస్థులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

-మండపాల నిర్వాహకులతో పోలీసుల సమన్వయ సమావేశం
-మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
-డీజేలకు అనుమతి లేదు రాత్రి 10 గంటల వరకే స్పీకర్లు
-సోషల్ మీడియాలో వదంతులను నమ్మొద్దు
-ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 12






గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మెదక్ టౌన్, మెదక్ రూరల్ సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్‌స్టేషన్లకు చెందిన గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ ంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల ఏర్పాటు, భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, శబ్ద కాలుష్యం, నిమజ్జనం తదితర అంశాలపై పోలీసు అధికారులు నిర్వాహ కులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా సోదరభా వంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలని సూచించారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రతి గణేష్ మండపాన్ని పోలీసు శాఖ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని అనుమతి పొందాలని తెలిపారు. విగ్రహం ఎత్తు, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం తదితర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. మండపాల వద్ద 24 గంటలూ కనీసం ముగ్గురు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూడాలని, భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. మండపాల వద్ద టపాకాయలు కాల్చరాదని స్పష్టం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధులు, చిన్నారులు, విద్యార్థులు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని, మండపాల వద్ద డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. పోలీసు అధికారులు సూచించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని ఎస్పీ కోరారు. ఏదైనా సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా అవసరమైన ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, సందీప్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# కొరివిపల్లి లో ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించి వేగవంతం చేయాలని సూచించిన

-ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముత్తిగళ్ల రామచంద్రం

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)



చిన్న శంకరంపేట మండలం కొరివిపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇందిరమ్మ ఇల్లను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేస్తున్నఅభివృద్ధి పనులు ప్రతిష్టాత్మక చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం పెంచి త్వరగా పూర్తి చేయాలనే సంకల్పంతో గ్రామంలోని ప్రతి నిర్మాణాలని పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్ తో చర్చించుకుంటూ వారికీ పూర్తి స్థాయిలో సహాకారం అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు. మరియు ముత్తుగళ్ళ రామచంద్రం. ఉదయ్ కుమార్, బిక్కనూరు రాములు, లస్మగాళ్ల రాములు. తదితరులు పాల్గొన్నారు

# నా పిల్లలు అనాథలు అవుతారు చిన్న పిల్లలున్నారు ఆదుకోండి

-కొప్పుల ఈశ్వర్, కెసిఆర్, కేటీఆర్ సార్లు నా కుటుంబాన్ని ఆదుకోండని వేడుకోలు

-ఆత్మహత్య చేసుకున్న ఎండపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జగన్ ఆవేదన

జగిత్యాల, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):





జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల్ గుల్లకోట మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. మండల్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షునిగా 2019-22 వరకు తెలియకుండ నెలకు 30-35 వేలు ఖర్చు అయ్యేవి ఆలా 4 సంవత్సరాలు గడిచే సరికి వడ్డీతో 14 లక్షలు అయ్యింది సర్పంచ్ ముగిసే సరికి 4 లక్షల అప్పు తప్పని పరిస్థితిలో 2023- జనవరిలో ఇంటి పైన లోన్ తీసి అప్పులు కట్టిన ఇంటి లోన్ నెలకి 28,750 చొప్పున ఇప్పటికి 12 లక్షలకు పైనే కట్టిన మల్లి 2023 ఎన్నికల సందర్భంగా రోజు గ్రామాల్లో తిరగడం రోజు ఇంటి ఖర్చులు ఈఎంఐ లు కట్టడానికి 2024 - మార్చిలో పర్సనల్ లోన్ 5 లక్షలు తీసుకొన్న అవి నెలకు ఈఎంఐ 26,464 రూ: చొప్పున 27 నెలలు కట్టిన 2026 - జులై కి ముగిసింది ఒడ్డెర కాలనీ దగ్గర ప్లాట్ కన్స్ట్రక్షన్ కి 10,00,000 (పది లక్షలు ) పెట్టిన అనవసరంగా (ఇప్పుడు అది ఒకటే ఉంది) కార్ ఎక్స్ఛేంజ్ ఇచ్చి కొత్త కార్ తీస్కొని ఇంకో పెద్ద తప్పు చేసిన దానికి 5 లక్షలతో పాటు నా క్విడ్ కార్ పోగొట్టుకున్న ఆర్థికంగా ఇరకున్న అని తెలిసే సరికి చాలా నష్టం జరిగింది ఈఎంఐ కోసం చాలా మంది దగ్గర అప్పుగా తీసుకొన్న వీటిని కట్టడం కోసం నా క్లినిక్ ఇంటి పైన మల్లి హౌస్ లోన్ 2025 లో తీస్కొన్న దాని ఈఎంఐ - 14,644 ఈఎంఐ ల కోసం అప్పులు బాధలు తీసుకోవడం జరిగింది. ఎవరికీ చెప్పలేక ఎం చేయలేక ఆ మధ్య నే నా భార్య పల్లవి కి చెప్పిన పాపం తనకి మొదటి నుండి నేను ఏమి చెప్పేది కాదు ఎటు వెళ్తున్నానో ఎం చేస్తున్నానో కూడ చెప్పలే ఎన్నడు ఇప్పుడు తెలిసే సరికి చాలా ఏడుస్తుంది. ఇంకా పూర్తిగా చెప్పలేదు మా అక్కకి బావకి అత్తమ్మ మావయ్య కి మా అన్న లక్ష్మణ్ వదినలకు చెప్పింది. తన దగ్గర ఉన్న బంగారం పాపాది బాబు చైన్ అన్ని ముత్తుట్ లో తాకట్టు పెట్టిన మా అత్తమ్మ మావయ్య గోల్డ్ పెట్టి డబ్బులు 2 లక్షల వరకు సహాయం చేసారు. మా అక్క బావ 3 లక్షల వరకు ఇచ్చారు. నాకు ఇద్దరు పిల్లలు పాపా సంజన (11) బాబు సుధాంష్ (5) ఏనాడు వాళ్లకు ఎం చేయలేదు. మా పల్లవికి ఈ మధ్య ఆరోగ్యం బాలేదు హార్ట్ బీట్ రేస్ అవుతోంది. నేను ఇక లేనని తెలిసే సరికి పిచ్చిది అవుతుందని నిజంగా ఎంతో అద్భుతంగా బ్రతికిన నాకు దేవుడు ఇలా ఎందుకు చేసాడో నా పల్లవి కి పిల్లలకు దూరం అవ్వడం నా ఖర్మ... పల్లవి నన్ను క్షమించు... నీ రుణం తీర్చుకొనే అవకాశం ఆ దేవుడు నాకు ఇవ్వాలి. అత్తమ్మ మావయ్య - అక్క, బావ - అన్నా వదిన మీరు క్షమించండి నన్ను పల్లవికి పిల్లలకు మీరే ఇక అన్ని లక్ష్మణ్ అన్న పిల్లలను మీరే ఆదుకోవాలి బామ్మర్ధులు కృష్ణ స్వామి కమల్ సూరాజ్ సాయి రవి అనిల్ మామ వాసు, అరుణ సంపత్ బాబాయ్, మా అక్కయ్యలు మీరు అంత నా కుటుంబానికి అండగా ఉండండి.. మీరే దిక్కు ఇక నా బాధ ఒక్కటే డబ్బులు హాస్పిటల్ ఖర్చులకో పండగలకో నా కుటుంబానికో ఖర్చు చేయలేదు ప్రామిస్. అప్పట్లో రోజు మండలంలో పార్టీ కార్యక్రమాలకు తిరగడం మరియు ఈఎంఐ లకె అప్పులు చేసిన నా పిల్లల పాపం నా పల్లవి పాపం కచ్చితంగా నాకు తగులుద్ది ఏనాడు వారికి ఏమి చేయని మూర్ఖున్ని. దయచేసి ఎవరు నాలా చేయకండి గత కొద్ది రోజులుగా ప్రతి నిమిషం నరకం అనుభవిస్తున్నా ఇన్ని రోజులు ఎన్నడు పిల్లల గురించి కుటుంబం గురించి వారికోసం సంపాదించాలని ఎందుకు అనిపించలేదో ఇప్పుడు అర్థం అయ్యే సరికి రోజు నిద్ర పట్టడం లేదు నా కుటుంబం కోసం ఏమి చేయలేదు సంపాదించలేదు. నాపైన నాకే విరక్తి వచ్చేస్తుంది ఏంటి ఈ జీవితం నా వల్ల అవ్వట్లే...నా కుటుంబం భవిషత్తు ఆలోచిస్తే భయమేస్తుంది దేవుడా వారిని చల్లగా చూడు దయచేసి నాకు ఆర్థిక సహాయం చేసినవారు కొద్దిగా ఓపిక పట్టండి. గ్రామంలో నేను ఎవరినైనా ప్రత్యేక్షంగా పరోక్షంగా బాధ పెడితే నన్ను క్షమించండి.. గ్రామస్తులు అందరికి పేరు పేరున నమస్కారాలు ఊర్లో ఒక ఇల్లు అయినా నన్ను గొప్పగా ఆదరించిన మీకు ధన్యవాదములు క్షమించి .... నా చివరి మజిలీ బాధ్యత మీదే.. అని విన్నవించాడు. పార్టీ అధినేత కెసిఆర్ కేటీఆర్ కొప్పుల ఈశ్వర్ హరీష్ రావ్ సార్లు నా కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నాడు.

# పాఠశాల శానిటేషన్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి
# పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలి

-ప్రభుత్వ పాఠశాల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి

తొరూర్/పాలకుర్తి (తెలంగాణ పత్రిక) ప్రతినిధ



పున్నం సారయ్య డిమాండ్లి తొర్రూరు మండల కేంద్రంలో శానిటేషన్ వర్కర్స్ సమావేశానికి ఉప్పలమ్మ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన యూనియన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కాసు మాధవి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాలలో పనిచేసే వర్కర్స్ సుమారు 27 వేల మంది ఉన్నారు వారికి చాలీచాలని వేతనాలు అమలు చేస్తూ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్యను బట్టి వేతనం ఇవ్వడం సరైంది కాదని ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పాఠశాలలోనే పాఠశాల గదులు శుభ్రత ముత్రశాల శుభ్రత చెట్ల పెంపకం పాఠశాల ప్రాంగణమంతా పరిశుభ్రం చేయడం లాంటి పనులు చేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటూ వారిని బానిసలుగా చూస్తున్నారని ఆయుర్వేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం తక్షణమే వారికి కనీస వేతనం అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సంకెను బట్టి కాకుండా కార్మికులందరికీ సమాన వేతనం అమలు చేయాలని గుర్తింపు కార్డులు జారీ చేయాలని కార్మిక చట్టంలో ఉన్న విధివిధానాలు హక్కులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఉండబడిన కార్మిక వర్గాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల సానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఇసంపల్లి సైదులు వర్కర్స్ ఐలమ్మ సరోజన సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

-రామాయంపేట సిఐ. సైదా నాయక్ చిన్న శంకరంపేట ఎస్సై శివానందం

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 12




,చిన్నశంకరంపేట: వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని పీస్ కమిటీ సమావేశంలో రామాయంపేట సిఐ. సైదా నాయక్ సూచించారు. శనివారం శంకరంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయకుని మండపాల నిర్వాహకులతో స్థానిక ఎస్సై శివానందం నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో తాసిల్దార్ మాలతీ, ఎస్సై శివానందం మాట్లాడుతూ మండపాలను నిర్వహించే పూర్తి బాధ్యత నిర్వాహకులదే అన్నారు. ముందస్తుగా మండపాలకు అనుమతి తీసుకోవాలన్నారు. మండపాల వద్ద పెద్దపెద్ద శబ్దాలతో డీజే బాక్సులు పెట్టరాదని భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. మండపాల వద్ద మత్తు పదార్థాలు తీసుకోరాదని పేకాట ఆడరాదని ఇలాంటి అసంఘటిత కార్యక్రమాలకు పాలు పడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు మండపాల ఏర్పాటుకు అనుమతితప్పనిసరిని, విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించారు డీజేలను వినియోగించవద్దని, నిమజ్జనం,ఊరేగింపులో అసభ్యకర నృత్యాలు చేయరాదని, శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ సమావేశంలో సర్పంచులు కంజర్ల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ భాను ప్రసాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు డాక్టరు. హలవత్ మోహన్ నాయక్, నాయిని ప్రవీణ్ కుమార్, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డుల్లో ఘనంగా వన మహోత్సవం

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 12: (తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 40, 41వార్డుల్లో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటుతూ పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ మొక్కలు నాటుదాం పర్యావరణన్ని కాపాడదాం భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి నవీన్ శిరీష, తెలంగాణ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ మాలతి



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకులు ఓటు హక్కు పొందేందుకు మండలంలోని అన్ని గ్రామాల్లోప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ మాలతి తెలిపారు శనివారం చిన్నశంకరంపేట మండలంలోని శాలిపేట, సంగాయిపల్లి, చెన్నాయిపల్లి మడూర్, మాందాపూర్ , మాందాపూర్ తండా, లను పరిశీలించి ఓటు హక్కు గురించి బిఎల్ఓ లను తెలుసుకున్నారు. ప్రతి యువత 18 సంవత్సరాలు నిండితే ప్రత్యేక కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు.

## కౌన్సిలింగ్ తోనే వృద్ధుల కేసులు సమస్యల పరిష్కారం

-హరి అశోక్ కుమార్



జగిత్యాల, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లాలోని జగిత్యాల మెట్పల్లి కోరుట్ల డివిజన్ల మండలాలకు చెందిన నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రుల ఫిర్యాదులపై వారి కొడుకులు కూతుర్లు కోడళ్ళను శనివారం కౌన్సిలింగ్ కేంద్రంకు పిలిపించి తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు వృద్ధుల చట్టం శిక్షలను వారి తల్లిదండ్రుల నుండి పొందిన ఆస్తులు తిరిగి వారి పేరిట మార్చే వీలుందని వివరిస్తూ కౌన్సిలింగ్ చేయడంతో వారు స్పందించి తమ తల్లిదండ్రులను పోషణ రక్షణ బాగోగులు మా భాద్యతేనని అఫిడవిట్స్ సమర్పించి వెంట తీసుకెళ్లారు. తమ సమస్యలు పరిష్కరించిన హరి అశోక్ కుమార్ కు ఆ వృద్ధ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పి.సి హన్మంత్ రెడ్డి గౌరిశెట్టి విశ్వనాథం వెల్మల ప్రకాష్ రావు ఎం.డి యాకూబ్ కండ్ల గంగాధర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ఓదెల ఆడపడుసుల కల బతుకమ్మ ఘాటు

-భూమి పూజ చేసిన సర్పంచ్



ఓదెల సెప్టెంబర్12 తెలంగాణ పత్రిక

ఓదెల ఆడపడుచుల కల ఈ బతుకమ్మ ఘాటు శనివారం పాలకవర్గంతో కలిసి బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ సతీష్ కనికి రెడ్డి ఓదెల కేంద్రంలోని ఊర చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి శనివారం పాలకవర్గంతో కలిసి భూమి పూజ చేసిన . ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ ఓదెల గ్రామంలో ఆడపడుచుల కల ఈ బతుకమ్మ ఘాటు అని ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న ఘాటు ఈరోజు ప్రారంభం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు మహిళల కళ్ళల్లో మహిళలు ఆనందోత్సవాల మధ్య జరుపుకునే బతుకమ్మ పండుగకోసం పాలకవర్గం బతుకమ్మ మెట్లు ఘాట్ కట్టడానికి తీర్మానం చేయడం జరిగింది గ్రామ అభివృద్ధి పనులలో భాగంగ మరియు పాలకవర్గ సభ్యులు తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ఉపసర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ వార్డ్ సభ్యులు గొర్ల శ్రీనివాస్, దూలం సదానందం, రాపెల్లి రాజయ్య ,చింతం విజయ స్వామి, పెండం లక్ష్మీ ఓదెలు, కొంద్ర లక్ష్మణ్ ,తోట ఉమా మహేశ్వరి మరియు తీర్థాల శ్రీనివాస్, బుద్ధే కుమార్,నూతి శంకర్, మాట్లా కుమార్, బోడకుంట శివన్న, చెరుకు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ప్రారంభం





తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 12

కరీంనగర్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా 28వ డివిజన్‌లో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని 28వ డివిజన్ కార్పొరేటర్ భాస్కర్ నాయక్ పిలుపునిచ్చారు. మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవచ్చని ఆయన తెలిపారు. డివిజన్ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమకు అవసరమైన మట్టి వినాయక ప్రతిమలను వార్డు కార్యాలయం నుంచి తీసుకెళ్లాలని కోరారు. "పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. మట్టి వినాయకులను ప్రోత్సహించి పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకుందాం" అని కార్పొరేటర్ భాస్కర్ నాయక్ అన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

-ఏబీవీపీ మండల కన్వీనర్ సంతోష్



పాపన్నపేట, సెప్టెంబర్ 12:(తెలంగాణ పత్రిక)

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏబీవీపీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మండల కన్వీనర్ సంతోష్ పేర్కొన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ శనివారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి తెలుపు నేపథ్యంలో నాయకులను శనివారం తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేసి ఠాణాకు తరలించారన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్లాలనేటటువంటి లక్ష్యాన్ని ఏబీవీపీ ఎంచుకొని అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిందన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాడాలి: మేయర్ మూడ్ గణేష్



కొత్తగూడెం ఆర్.సి, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని ఉద్యమాలు నిర్మించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా శనివారం సీపీఐ కొత్తగూడెం పట్టణ కౌన్సిల్ ఆధ్వర్యంలో 52వ డివిజన్ మేదర బస్తీలో వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. నాటి నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీపై ఎర్రజెండా అండతో వేలాది మంది ప్రాణాలర్పించి భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడారని గుర్తుచేశారు. ఆ చారిత్రక పోరాటంలో ఎలాంటి పాత్ర లేని బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులు నేడు రాజకీయ లబ్ధి కోసం చరిత్రను వక్రీకరించేందుకు కుట్రలు పన్నుతున్నాయని మండిపడ్డారు. చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ.. వెట్టిచాకిరీ విముక్తి కోసం, ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, మాచర్ల శ్రీనివాస్, సపోర్ట్ రవి, ధనరాజ్, అజయ్, సురేష్, హైమద్, రాజా, కళ్యాణ్, రాజు, రాము, కైసర్, విక్కీ బాయ్స్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ గెలల దొంగతనాల నివారణకు పోలీసుల చర్యలు

-పామాయిల్ గెలల దొంగతనాలకు అడ్డుకట్ట
-రైతులు, సేకరణదారులు సమన్వయంతో పనిచేయాలి
-అనుమానాస్పద కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 12

దమ్మపేట: పామాయిల్ గెలల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటికి అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. రైతులు, పామాయిల్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు, గెలల సేకరణదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి, దమ్మపేట ఎస్సై రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. దమ్మపేట, అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీల ప్రతినిధులు, పాకలగూడెం గెలల సేకరణదారు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రైతుల పంటకు భద్రత కల్పించడంతో



పాటు గెలల దొంగతనాలను అరికట్టేందుకు పలు సూచనలు చేశారు. నిఘా పెంచాలి రైతులకు కేటాయించిన గుర్తింపు సంఖ్యలను ఇతరులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పామాయిల్ గెలల రవాణా జరిగే ప్రధాన కూడళ్ల వద్ద నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలని ఫ్యాక్టరీల యాజమాన్యాలకు సూచించారు. రైతులు తమ తోటలను నిరంతరం పర్యవేక్షించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. రాత్రివేళల్లో అప్రమత్తంగా ఉండాలి రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా గెలలను ఎక్కించడం, దించడం వంటి ఘటనలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గెలలను ఫ్యాక్టరీలకు తరలించే విషయంలో నమ్మకమైన డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని తెలిపారు. పామాయిల్ గెలల దొంగతనాలను అరికట్టేందుకు రైతులు, ఫ్యాక్టరీల యాజమాన్యాలు, సేకరణదారులు, డ్రైవర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని పోలీసు అధికారులు సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆయిల్‌ఫెడ్ తరపున నాగబాబు, వెంకటేష్, శంకర్, కార్తీక్, పాకలగూడెం పామాయిల్ గెలల సేకరణదారు పద్మరాజు పాల్గొన్నారు.

# కరెంటు కోతలతో రైతన్న విలవిల





-24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి
-రాజగోపాలపేట, కొండం రాజు పల్లి సబ్‌స్టేషన్ల వద్ద రైతుల ధర్నా
-నంగునూరు-గట్ల మల్యాల-ఖాతా రహదారిపై రాస్తారోకో

నంగునూరు, సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక):

విద్యుత్ కోతలపై అన్నదాతలు ఆగ్రహించారు. విద్యుత్ కోతలతో పంటలకు సాగునీటిని అందించడం ఇబ్బందిగా మారడంతో రైతులు రోడ్డెక్కుతున్నారు. సబ్ స్టేషన్లను ముట్టడించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. రహదారులను దిగ్బంధిస్తున్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజుపల్లి, రాజగోపాలపేట విద్యుత్ సబ్ స్టేషన్లను శనివారం రైతులు ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళన బాట పట్టారు. కరెంటు కోతలతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గట్లమల్యాల, ఘనపూర్, ఖాతా, కొండంరాజుపల్లి, సంతోష్ నగర్ గ్రామాలకు చెందిన రైతులు కొండంరాజుపల్లిలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని నినదించారు. ప్రస్తుతం విద్యుత్ కోతలు, సరఫరాలో అంతరాయాలతో సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని రైతులు తెలిపారు. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ అందక పోవడంతో బోర్లు, మోటార్లపై ఆధారపడిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్ కోతల వల్ల పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నాలుగు కొండం రాజు పల్లి, ఖాత, గణపురం, గట్ల మల్యాల సర్పంచులు సర్పంచులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. విద్యుత్ లైన్ మెన్ పోతిరెడ్డి రాములు వినతి పత్రం అందించారు.

### రాజగోపాలపేటలోనూ నిరసన

కరెంటు కోతలతో పంటలు ఎండి పోతున్నాయని ఆరోపిస్తూ రాజగోపాలపేట గ్రామ రైతులు ఆ గ్రామాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఇబ్బందులను విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తొలగించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అవసరమైన మేరకు నిరంతరాయ విద్యుత్ అందించాలని కోరారు. రైతుల పొలాలకు నీరు అందాలంటే విద్యుత్ సరఫరా కీలకమని పేర్కొన్నారు. కరెంటు కోతలు కొనసాగితే సాగు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.





# వల్లూరి ఫౌండేషన్ 'భారతరత్న' పురస్కారం అందుకున్న ఏటి ఆంజనేయులు



-ఆర్టీఐ చట్టం పరిరక్షణకు చేస్తున్న సేవలకు అరుదైన గౌరవం

నంగునూరు, సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక):

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడు, సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులకు చెందిన ఏటి ఆంజనేయులుకు అరుదైన గౌరవం లభించింది. తెలంగాణ భాషా సాంస్కృతిక సౌజన్యంతో శ్రీ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయనకు 'భారతరత్న' పురస్కారం అందజేశారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం జరిగింది. దేశవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కోసం ఏటీ ఆంజనేయులు చేస్తున్న కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని అందించారు. మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, తెలంగాణ మాజీ మంత్రి బాబూమోహన్ చేతుల మీదుగా ఏటీ ఆంజనేయులు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఏటీ ఆంజనేయులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు




ఎంతో శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ముఖ్యంగా నిరుపేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆర్టీఐ చట్టం ద్వారా చొరవ తీసుకున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ, ఏ స్థాయిలో అవినీతి జరిగినా సమాచార హక్కు చట్టం ద్వారా ప్రశ్నించే అవకాశం ప్రజలకు ఉందన్నారు. అవినీతిపై పోరాటంలో ఆర్టీఐ చట్టం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రజలకు కల్పించిన హక్కుల ఫలితంగానే నేడు ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం--2005ను సమర్థవంతంగా వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఇందుకు అంబేద్కర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెంచడం, ప్రజలకు సమాన న్యాయం అందించడం తమ కమిటీ ప్రధాన లక్ష్యమని చెప్పారు. అవినీతిని అంతం చేయడమే సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ధ్యేయమని స్పష్టం చేశారు. కమిటీ ద్వారా అనేక అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకు వచ్చినట్లు




తెలిపారు. ప్రజలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. చట్టాలపై అవగాహన పెరిగితే నేరాలు తగ్గి దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని అన్నారు. తన సేవలను గుర్తించి 'భారతరత్న' పురస్కారానికి ఎంపిక చేసిన శ్రీ వల్లూరి ఫౌండేషన్‌కు ఏటీ ఆంజనేయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
ఆదివారం
సెప్టెంబర్ 13 2026
కరీంనగర్


# క్రీడా పోటీల్లో నంగునూరు క్రీడాకారుల ప్రతిభ






-క్రీడలతో విద్యార్థుల్లో సమగ్ర వికాసం
-క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి

**నంగునూరు, సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక):** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే మనస్తత్వం, ఆత్మవిశ్వాసం పెందుతాయని సిద్దిపేట జిల్లా నంగునూరు సర్పంచి సనాదుల బాలపోచయ్య, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సాదుల పవన్ కుమార్, నంగునూరు ఉప సర్పంచి కోల శ్రీధర్ గౌడ్, నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ గాడిపల్లి వెంకటలక్ష్మి, నంగునూరు ఉన్నత పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు దుబ్బుడు రవీందర్ రెడ్డి, పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర పార్థ సార ధి పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు తీర్చిదిద్దేందుకు పాఠశాల క్రీడా సమాఖ్య(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో మం డల స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం నంగునూ రులో ఉత్సాహంగా నిర్వహించారు. ఎస్‌జీఎఫ్ మం డల కార్యదర్శి గందె రాజమౌళి ఈ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. పీఆర్టీయూ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర పార్థసారథి ఆర్థిక సహాయంతో మం డల స్థాయి ఖో ఖో, వాలీ బాల్, కబడ్డీ క్రీడా పోటీల లో విజేతలకు మెమెంటోలు అందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో సనాదుల బాల పోచయ్య, సాదుల పవన్ కుమార్, కోల శ్రీధర్ గౌడ్, గాడిపల్లి వెంకటలక్ష్మి, ఎర్ర పార్థ సారధి, దు బ్బుడు రవీందర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని కబడ్డీ పోటీలను ప్రారంభించారు.

**క్రీడలతో సమగ్ర వికాసం**

మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత పాఠశాలలపై ఉందని నంగునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదిగి నంగునూరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నంగు నూరు సర్పంచి సనాదుల బాల పోచయ్య మాట్లా డుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా ప్రతిభకు కొదవ లేదని చెప్పారు. వారికి సరైన ప్రోత్సాహం, వసతులు కల్పిస్తే జిల్లా, రాష్ట్ర స్థాయిలో అద్భుతాలు సాధించగలరన్నారు. నంగునూరు వ్యవసాయ మార్కె ట్ కమిటీ వైస్ ఛైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లా డుతూ క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించే స్ఫూర్తి విద్యార్థు ల్లో ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో తప్పని సరిగా పాల్గొనాలని సూచించారు. నంగునూరు ఉప సర్పంచి కోల శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్ వంటి సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ విద్యార్థుల్లో ఉన్న సహజ ప్రతిభను వెలికి వస్తుందన్నారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ గాడిపల్లి వెంకటలక్ష్మి మాట్లాడుతూ బాలికలు కూడా క్రీడల్లో సమానంగా రాణిస్తున్నారని ప్రశంసిం చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాలికను ప్రో త్సహించాలని అన్నారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు పాఠశాల స్థాయిలో మరింత ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. నంగునూరు ఉన్నత పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు దుబ్బుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని చెప్పారు. గెలుపు క్రీడల్లో గెలిచిన వారు మరిన్ని విజయాల కోసం కృషి చేయాలని, ఓడిన వారు తమ పొరపాట్లను సరిదిద్దుకుని తదుపరి పోటీలకు సన్నద్ధం కావాల ని సూచించారు. పీఆర్టీయూ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర పార్థసారథి మాట్లాడుతూ విద్యా ర్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారంగా బహుమతులకు విరాళం అందించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహి ంచేందుకు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, దాత లు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

**-విజేతలకు బహుమతుల ప్రదానం**

ఉత్కంఠభరితంగా సాగిన కబడ్డీ పోటీల అనంతరం విజేతలకు శుక్రవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రారంభ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భ ంగా ఎస్జీఎఫ్ మండల కార్యదర్శి గందె రాజమౌళి మాట్లాడుతూ ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని విద్యార్థులకు క్రీడల్లో మెరుగైన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. క్రీడాకా రులు క్రమశిక్షణతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవడం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శారీరక విద్యా ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**-మండల స్థాయి క్రీడల్లో విద్యార్థుల సత్తా**

కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖోలో పలు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన నంగునూరు మండల స్థాయి క్రీడా పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో క్రీడల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహిం చారు. శుక్రవారం నంగునూరులో నిర్వహించిన కబడ్డీ పోటీలతో మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు ముగిశాయి. ఈ నెల ఒక్కో క్రీడను ఒక రోజు చొప్పు న మూడు రోజులు నిర్వహించారు. ఈ నెల ఒకటవ తేదీని మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో ఖోఖో క్రీడా పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మగ్దుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్ ఖోఖో పోటీలను ప్రారంభించారు. ఈ నెల రెండవ తేదీన వాలీబాల్ పోటీలను నర్మెట ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలను పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రారంభించారు. ఈ నెల మూడవ తేదీన జరగవలసిన మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు వర్షం కారణంగా వాయిదా పడ్డాయి. తిరిగి ఈ పోటీలను శుక్రవారం నంగునూరులో నిర్వహిం చారు. అన్ని విభాగాల్లో కలిపి మండలంలోని పది ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఖోఖో పోటీలో 33 జట్లు, వాలీ బాల్ పోటీలో 28 జట్లు, కబడ్డీ పోటీలో 33 జట్లు పాల్గొన్నాయి. మండల క్రీడా సమాఖ్య కార్యదర్శి, నంగునూరు ఉన్నత పాఠశాల శారీరక విద్యా సంచాలకుడు(ఫిజికల్ డైరెక్టర్-పీడీ) గందె రాజమౌళి ఆధ్వర్యంలో పీడీలు లలితాభవాని( పాలమాకుల), దర్శనాల రాజ్ కుమార్(గట్లమల్యాల), భాగ్యలక్ష్మి (నర్మెట) జ్యోతి(రాజగోపాలపేట), శారీరక విద్యా ఉపాధ్యాయులు(ఫిజికల్ విద్యా ఉపాధ్యాయులు-పీఈటీలు) తడకంటి రాజు(మగ్దుంపూర్), నరేశ్ (టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి), కట్ట రమేశ్(బద్దిపడగ), శారద(కేజీబీవీ నర్మెట) ఈ క్రీడలను నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థుల ప్రదర్శన ఆధారంగా జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. పలు పాఠశాలల జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి.

**-జూనియర్ విభాగం**

**కబడ్డీలో..**

బాలుర విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించింది. బాలికల విభాగంలో మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, గట్ల మల్యాల ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం పొందాయి.

**వాలీబాల్:**

బాలుర విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, రాజగోపాలపేట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో నర్మెట ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ద్వితీయ స్థానం పొందాయి.

**ఖో-ఖో:**

బాలుర విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, నర్మెట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, నంగునూరు ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం దక్కించుకున్నాయి.

**-సీనియర్ విభాగం**

**కబడ్డీ:**

బాలుర విభాగంలో నంగునూరు ఉన్నత ప్రథమ స్థానం, టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో కేజీబీవీ నర్మెట ప్రథమ స్థానం, రాజగోపాల్‌పేట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం పొందాయి.

**వాలీబాల్:**

బాలుర విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, రాజగోపాలపేట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో నర్మెట ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం పొందాయి.

**ఖో-ఖో:**

బాలుర విభాగంలో గట్ల మల్యాల ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, నర్మెట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, నర్మెట ఉన్నత ద్వితీయ స్థానం పొందింది.

**-విజేతలకు అభినందనలు**

మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు, జట్లకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే తత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, మండల స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.









## ఎర్రవల్లిలో బీఆర్ఎస్ చర్యలకు నిరసన

-పసుపు నీళ్లతో శుద్ధి చేయడం పట్ల ఆందోళన
-సిద్దన్నపేట చౌరస్తాలో బైఠాయించి నిరసన
-స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసన



**నంగునూరు, సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక):** ఎర్రవల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పసుపు నీళ్లు చల్లడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని సిద్దన్నపేట చౌరస్తా వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకుల తీరును తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నాయకుడు పంగ రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ.. ఎర్రవల్లిలో బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లు చల్లుతూ నిరసన కార్యక్రమం చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి చర్యలకు తావులేదన్నారు. రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ, ప్రజాప్రతినిధుల పట్ల గౌరవం పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరించే చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. కొద్దిసేపు చౌరస్తాలో బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బంగారి నర్సింలు, కందికట్ల రాజు, ఆదిమూలం మహేశ్, కందికట్ల రమేశ్, పాకాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేచపల్లిలో ప్రభుత్వంపై జీవన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**సారంగపూర్ మండలం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 12** మండలంలోని రేచపల్లి గ్రామంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ప్రక్రియను ప్రభుత్వం తెరవెనుక ప్రారంభిస్తోందని ఆరోపించారు.కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనిచేసిందని, యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్రాజెక్టులతో పాటు సింగరేణి జెన్‌కో ద్వారా విద్యుత్ ఉత్పత్తిని పెంచిందని తెలిపారు. ప్రస్తుతం రైతులకు నిరంతర విద్యుత్ అందడం లేదని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎస్ఏ నివేదికను ప్రస్తావిస్తూ అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు చెక్కుచెదరలేదని, మేడిగడ్డలో ఒక బ్లాక్‌లోని నాలుగు పిల్లర్లకు మాత్రమే నష్టం జరిగిందని అన్నారు. నష్టాన్ని చూపిస్తూ ప్రాజెక్టును పూర్తిగా పక్కన పెట్టడం సరికాదన్నారు. యూరియా పంపిణీలో యాప్ విధానం రైతులకు అర్థం కావడం లేదని, భూమి హక్కుల సమస్యల కారణంగా దళిత, బలహీనవర్గాల రైతులు ఎరువులు పొందలేకపోతున్నారని ఆరోపించారు. సాగునీరు, విద్యుత్, ఎరువులు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, రబీలో ఈ సౌకర్యాలు కల్పించలేకపోతే రైతులకు క్రాప్ హాలిడే ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## శంకరపట్నం మండల బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా కునారపు శ్రీనాథ్



**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12 కరీంనగర్ జిల్లా శంకరపట్నం** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శంకరపట్నం మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా కునారపు శ్రీనాథ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ శంకరపట్నం మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తారం గ్రామానికి చెందిన శ్రీనాథ్‌కు ఈ బాధ్యతలను అప్పగించినట్లు అనిల్ పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను, క్రమశిక్షణను పాటిస్తూ, మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని శ్రీనాథ్‌కు సూచించినట్లు ప్రకటనలో తెలిపారు. కాగా తనపై నమ్మకంతో బిజెపి సోషల్ మీడియా మండల కన్వీనర్ గా నియమించిన బిజెపి కుటుంబ సభ్యులకు శ్రీనాథ్ ధన్యవాదములు తెలిపారు.

# కేటీఆర్ సొంత గడ్డపై సీఎం రేవంత్ పర్యటన సిరిసిల్ల కేంద్రంగా కాంగ్రెస్ సరికొత్త వ్యూహం..

# పద్మశాలీల ప్రాతినిధ్యంపై రాజకీయ విశ్లేషకుల అంచనాలు..?

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

తెలంగాణ రాజకీయ రంగస్థలంపై ఇప్పుడు అందరి దృష్టి సిరిసిల్ల నియోజకవర్గం వైపే మళ్లింది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ సుదీర్ఘకాలంగా ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల గడ్డపై ఈ నెలాఖరులో అడుగుపెట్టబోతున్నట్లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించడంతో నియోజకవర్గంతో పాటు రాష్ట్ర రాజకీయాల్లోనూ తీవ్ర చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్షాలకు బలమైన కోటలుగా భావించే నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించి, అక్కడ అధికార కాంగ్రెస్ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో అత్యంత కీలకమైన ఓటు బ్యాంకు, సుమారు 70 శాతానికి పైగా జనాభా కలిగిన ప్రధాన వర్గం 'పద్మశాలీలు'. తరతరాలుగా సిరిసిల్ల టెక్స్‌టైల్ రంగానికి, చేనేత పరిశ్రమకు వెన్నుముకగా నిలుస్తూ ఈ ప్రాంతాన్ని ఆర్థికంగా సజీవంగా ఉంచుతున్నది ఈ నేతన్నల సమాజమే. అయితే, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు సిరిసిల్ల గడ్డపై పద్మశాలీలు అత్యంత మెజారిటీ సామాజిక వర్గంగా ఉన్నప్పటికీ, ఈ నియోజకవర్గం నుంచి ఒక్క పద్మశాలి నేత కూడా శాసనసభ్యుడిగా (ఎమ్మెల్యేగా) గెలవలేకపోవడం చారిత్రక నిరాశకు గురిచేసింది. దశాబ్దాలుగా ఓటర్లుగా నియోజకవర్గ భవిష్యత్తును నిర్ణయిస్తున్న నేతన్నలు, ప్రజా ప్రాతినిధ్యం విషయానికి వచ్చేసరికి మాత్రం అవకాశాలకు దూరమవుతూనే ఉన్నారు. మెజారిటీ జనాభా కలిగి ఉండి, నియోజకవర్గాన్ని శాసించే స్థాయిలో ఉన్నప్పటికీ తమ వర్గానికి తగిన గుర్తింపు దక్కలేదనే ఆవేదన స్థానిక పద్మశాలీ వర్గంలో ఉందనేది విశ్లేషకుల ప్రధాన అంచనా. ఈ చారిత్రక ప్రాతినిధ్య లోపాన్ని, పద్మశాలీల ఆత్మగౌరవ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ వ్యూహానికి ప్రధాన



అస్త్రంగా మలుచుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం.

**సరికొత్త పొలిటికల్ మాస్టర్ ప్లాన్ ఉందంటున్న విశ్లేషకులు**

చారిత్రక అసమతుల్యతకు స్వస్తి -- రాజకీయ గుర్తింపు: ఇప్పటివరకు ఎమ్మెల్యే పీఠానికి దూరంగా ఉన్న పద్మశాలీ సమాజానికి రాబోయే రోజుల్లో సముచిత గౌరవం కల్పిస్తామని, పార్టీ పదవులతో పాటు ముఖ్యమైన నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. జనాభా నిష్పత్తికి తగ్గట్లుగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ సంకేతాలు ఇవ్వవచ్చని భావిస్తున్నారు.

**చేనేత, పవర్ లూమ్ రంగానికి శాశ్వత ఆర్థిక భరోసా**

సిరిసిల్ల నేత కార్మికులకు కేవలం పండుగల సమయంలో ఇచ్చే ఆర్డర్లకే పరిమితం కాకుండా, ఏడాది పొడవునా స్థిరమైన ఆదాయం లభించేలా నూతన ప్యాకేజీలు లేదా ప్రత్యేక కార్పొరేషన్ నిధుల కేటాయింపులపై సీఎం ప్రకటన చేసే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. ఉపాధి గ్యారెంటీ, ఆరోగ్య భద్రత, ఆధునిక యంత్రాల సబ్సిడీ వంటి అంశాల ద్వారా నేతన్నల కుటుంబాన్ని ఆర్థికంగా బలపరచడం కాంగ్రెస్ వ్యూహంలో భాగమని నిపుణులు అంచనా వేస్తున్నారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గం వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహించడం ద్వారా ప్రతిపక్ష పార్టీలను ఆత్మరక్షణలో పడేయడం, అదే సమయంలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపడం కూడా సీఎం పర్యటన ముఖ్య ఉద్దేశాలలో ఒకటని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన వర్గాల (బీసీ) సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనే బలమైన సందేశాన్ని సిరిసిల్ల వేదికగా పంపేందుకు అధికార పక్షం ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. మొత్తానికి, దశాబ్దాలుగా ప్రాతినిధ్యానికి నోచుకోని పద్మశాలీ వర్గానికి రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలుస్తామనే హామీతో సీఎం రేవంత్ రెడ్డి వేస్తున్న ఈ వ్యూహం ఎంతవరకు ఫలించనుందో, అలాగే రాబోయే రోజుల్లో ఇది సిరిసిల్ల రాజకీయ చిత్రపటాన్ని ఏ విధంగా మలుపు తిప్పనుందో వేచి చూడాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## 'ఢీ-10' డ్యాన్స్ షో విన్నర్ రాజు అరెస్ట్

తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన 'ఢీ-10' డ్యాన్స్ షో విజేత రాజును హైదరాబాద్ మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా సినిమా అవకాశాలు ఇప్పిస్తానని చెప్పి మోసం చేశాడని ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది. వివరాల్లోకి వెళితే.. ఓ యువతి ఈ నెల 9న మియాపూర్ పోలీసులకు రాజుపై ఫిర్యాదు చేసింది. తనను లైంగికంగా వేధించాడని, సినీ రంగంలో అవకాశాల పేరుతో వంచించాడని ఫిర్యాదులో పేర్కొంది. దీని ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆరోపణలకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు లభించడంతో రాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, రాజు అరెస్ట్ విషయాన్ని పోలీసులు ఇన్ని రోజులు గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ వార్త బయటకు రావడంతో చర్చనీయాంశంగా మారింది. యువతి చేసిన ఆరోపణలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు ముగిసిన తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.

## తెలంగాణలో ఆగని వానలు.. మరో వారం పాటు వర్ష సూచన

తెలంగాణలో వర్షాల ఉద్ధృతి ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. వీటితో పాటు నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలోనూ మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయి.

**ఆరోగ్య శాఖ హెచ్చరిక**

వర్షాల నేపథ్యంలో ఉష్ణోగ్రతలు తగ్గడం, గాలిలో తేమ శాతం పెరగడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రజారోగ్య శాఖ హెచ్చరించింది. ప్రధానంగా దోమలు, కలుషిత నీరు, గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. దోమతెరలు వాడటం, నివాస పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడటం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగడం వంటి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరింది. ఎవరికైనా ఫ్లూ లక్షణాలు కనిపిస్తే జాప్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని అధికారులు స్పష్టం చేశారు.



## జనగణనలో బీసీ కులగణనను తప్పనిసరిగా చేర్చాలి

**-కులగణనతోనే బీసీలకు జనాభా దామాషా ప్రకారం న్యాయం**

**-తెలంగాణ కులగణన దేశానికే రోడ్‌మోడల్: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

హైదరాబాద్, సెప్టెంబర్ 11 అసెంబ్లీ :

జనగణనలో ఎస్సీ, ఎస్టీల వివరాలను సేకరిస్తున్న తరహాలోనే బీసీల సమగ్ర వివరాలను కూడా తప్పనిసరిగా సేకరించాలని ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల జనాభా ఎంత ఉందో ఖచ్చితమైన లెక్కలు తేలితేనే వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాల్లో జనాభా దామాషా ప్రకారం న్యాయం చేయడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర శాసనసభలో 'జనగణనలో కులగణనను పొందుపరచాలి' అనే అంశంపై జరిగిన లఘు చర్చలో బీర్ల ఐలయ్య మాట్లాడారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశానికే రోడ్‌మోడల్‌గా నిలిచిందని అన్నారు. ఎన్ని కోర్టు కేసులు, ఇబ్బందులు ఎదురైనా సామాజిక న్యాయం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కులగణన చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చట్టం**

2025 మార్చిలో శాసనసభలో చట్టం చేసి బీసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో 42 శాతం, స్థానిక సంస్థల రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించి కేంద్రానికి పంపామని ఐలయ్య చెప్పారు. అయితే కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కేంద్రం అడ్డంకులు సృష్టించినప్పటికీ స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు బీసీలకు 50 శాతానికిపైగా సీట్లు కేటాయించామని తెలిపారు. దేశంలో రాహుల్‌గాంధీ ఆలోచనలను తొలుత తెలంగాణలో అమలు చేసి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపామని అన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సుమారు 3,500 కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశంలోని వివిధ వర్గాల ప్రజల స్థితిగతులను తెలుసుకున్నారని చెప్పారు. 'జనాభా దామాషా ప్రకారం అవకాశాల్లో వాటా' కల్పించాలన్న ఆయన ఆలోచనను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణలో అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

**1931 తర్వాత తొలిసారి తెలంగాణలో కులగణన**

స్వాతంత్ర్యానికి ముందు 1931లో జరిగిన కులగణన తర్వాత తెలంగాణలో ప్రజా పాలనలోనే తొలిసారిగా సమగ్ర కులగణన చేపట్టామని బీర్ల ఐలయ్య తెలిపారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెడ్డి సామాజిక వర్గానికి చెందినప్పటికీ బీసీల సంక్షేమం కోసం ఆలోచించి కులగణన నిర్వహించారని అన్నారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 2027లో చేపట్టనున్న జనగణనలో బీసీల వివరాలను పొందుపరచకపోతే ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బీసీల జనాభాపై సమగ్ర సమాచారం లేకపోతే వారికి అందాల్సిన వాటా, అవకాశాలను నిర్ణయించడం సాధ్యం కాదన్నారు. బీసీ కులగణనను జనగణనలోని 10వ ప్రశ్నావళిలో చేర్చాలని డిమాండ్ చేశారు.

**తెలంగాణలో బీసీల జనాభా 56.36 శాతం**

తెలంగాణలో సుమారు నాలుగు కోట్ల జనాభాలో బీసీలే అత్యధికంగా ఉన్నారని, రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ప్రకారం బీసీల జనాభా 56.36 శాతంగా తేలిందని ఐలయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో జనాభా దామాషా ప్రకారం విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి, మంత్రులు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఆర్.కృష్ణయ్య తదితరులతో కలిసి జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహించినా కేంద్రం పట్టించుకోలేదని విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలోనూ బీజేపీ ఎంపీలు బీసీల సమస్యను ప్రస్తావించలేదని ఆరోపించారు.

**బీసీలను ప్రత్యేక షెడ్యూల్‌లో చేర్చాలి**

బీసీలలో ముఖ్యమైన కురుమ సామాజిక వర్గాన్ని ఉదాహరణగా ప్రస్తావించిన ఐలయ్య.. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఆ వర్గాన్ని వివిధ పేర్లతో పిలుస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కురుమ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో కురుబ, మహారాష్ట్రలో ధంగర్, కేరళలో ముల్ల కురుబ, తమిళనాడులో కురుంబర్ పేర్లతో పిలుస్తారని వివరించారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించేందుకు ఓబీసీలకు ప్రత్యేక విధానం అవసరమన్నారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే ఓబీసీలకు కూడా ప్రత్యేక రక్షణ, గుర్తింపు కల్పించే విధంగా రాజ్యాంగపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. బీసీ కులగణనకు బీజేపీ ప్రజాప్రతినిధులు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# క్రిటికల్ కేర్ ఆస్పత్రిలో వృద్ధుడు మృతి పలు అనుమానలపై ఉత్కంట

-బాత్‌రూమ్‌లో తెల్లవారు జామున మృతదేహం
భద్రత ఏర్పాట్లపై ప్రశ్నలు

జగిత్యాల, సెప్టెంబర్ 13



(తెలంగాణ దినపత్రిక): జగిత్యాల పట్టణంలోని క్రిటికల్ కేర్ ఆస్పత్రిలో తెల్లవారు జామున బాత్‌రూమ్‌లో ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడు బాత్‌రూమ్‌కు వెళ్లిన సమయంలో మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనపై ఆస్పత్రిలోని భద్రత ఏర్పాట్లు రోగుల పర్యవేక్షణ సిబ్బంది అప్రమత్తతపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా వృద్ధులు అనారోగ్యంతో ఉన్న రోగుల విషయంలో ఆస్పత్రి సిబ్బంది ఎలాంటి పర్యవేక్షణ చేపట్టారనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఘటన అనంతరం ఆస్పత్రి అధికారులు సంబంధిత సెక్యూరిటీ గార్డును బలవంతంగా సెలవుపై పంపించినట్లు సమాచారం. అయితే ఆయనను సెలవుపై పంపించడానికి గల కారణాలు ఏమిటి? ఘటనకు ఆయన బాధ్యత ఎంత వరకు ఉంది? అనే విషయాలు అధికారికంగా వెల్లడించాల్సిన అవసరం ఉంది. వృద్ధుని మృతి ప్రమాదవశాత్తు జరిగిందా? లేక పర్యవేక్షణ లోపం ఏమైనా ఉందా? అనే అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ఘటనకు బాధ్యులు ఎవరైనా ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఈ సంఘటన సంబంధించిన పూర్తి వివరాలు అధికారుల వివరణ తెలియాల్సి ఉంది.

# నిజాంపేట్‌లో బీజేపీలోకి పలువురి చేరిక

-బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి:
కొల్లి మాధవి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12:



నిజాంపేట్--273 డివిజన్‌లో భారతీయ జనతా పార్టీకి పలువురు నూతన సభ్యుల చేరికతో ఉత్సాహం నెలకొంది. ఎస్‌వీఎం గ్రాండ్ హోటల్‌లో డివిజన్ అధ్యక్షుడు ఎన్.ప్రసాద్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహిం చిన చేరికల కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన సభ్యులకు పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రాజు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, బీజేపీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పలువురు పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో నిజాంపేట్--273 డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు, నూతన సభ్యులు సమన్వయంతో పనిచేయాలని పిలుపుని చ్చారు. కొల్లి మాధవి మాట్లాడుతూ.. పార్టీలో నూతనంగా చేరిన వారికి అభినందనలు తెలిపారు. బూత్ స్థాయి నుంచే పార్టీని బలోపేతం చేయాలని, నాయకులు, యువత, మహిళలు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. వ్యక్తిగత వర్గాలు, వ్యక్తిగత రాజకీయాలకు బీజేపీలో స్థానం లేదని, పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని అన్నారు. ప్రతి కాలనీ, ప్రతి బూత్‌లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ఠం చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. 'నేషన్ ఫస్ట్--పార్టీ నెక్స్ట్--సెల్ఫ్ లాస్ట్' అనే నినాదంతో కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుమన్‌రావు, డాక్టర్ ఎంఆర్‌ఎస్ రాజు, పద్మప్రసాద్, సాయికృష్ణారెడ్డి, గోపతి సురేష్, ఉదయ్‌కిరణ్, ప్రహ్లాద్, అజయ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రెపన్ కాసి, కౌశిక్‌నాయుడు, నరసింహారెడ్డి, గణేష్, విజయ్, గోపాలకృష్ణరాజు తదితర నాయకులు పాల్గొన్నారు. బీజేపీలో నూతనంగా చేరిన వారిలో పద్మావతి, కార్తీక్, శివపాటిల్, అరుణ్, అమరేందర్, రవిచరణ్, సుధాకర్, ఆంజనేయులు, శివ, ఆదినారాయణ, దిలీప్, కిషన్, ప్రసాద్, హమీద్‌భాషా, సుమన్, సంతోష్‌రెడ్డి, సామ్రాట్, లింగమూర్తి, రఘునాథరెడ్డి, జగన్, బ్రహ్మానందరావు, రాజమౌళి, వెంకటేశ్వరరావు, షరీఫ్, మధు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# పేదరికం చదువుకు అడ్డుకాకూడదు

-నీట్‌లో ప్రతిభ చూపిన ఇద్దరు నిరుపేద
విద్యార్థులకు వైద్య దంపతుల ఆర్థిక
చేయూత.. పుస్తకాల అందజేత

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12,సూర్యాపేట:



పేదరికం ప్రతిభకు అడ్డుకాకూడదనే సంకల్పంతో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే నిరుపేద విద్యార్థులకు సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందని చాటుతూ సూర్యాపేటకు చెందిన వైద్య దంపతులు డాక్టర్ మిన్న శివరామకృష్ణ, డాక్టర్ విజయలక్ష్మి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వైద్య విద్యలో సీట్లు సాధించిన పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామానికి చెందిన ఇద్దరు నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారి మొదటి సంవత్సరం చదువులకు అవసరమైన పుస్తకాలను అందజేశారు.సూర్యాపేట జిల్లా కేంద్రం లో గత 30 సంవత్సరాలుగా విజయకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ మిన్న శివరామకృష్ణ, డాక్టర్ విజయలక్ష్మి దంపతులు పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ పలువురికి అండగా నిలిచారు. వైద్య సేవలకే పరిమితం కాకుండా విద్యార్థులను ప్రోత్సహించడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహకారం అందించడం ద్వారా సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో నీట్‌లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీట్లు సాధించిన ఇద్దరు విద్యార్థుల పరిస్థితిని తెలుసుకుని వారికి ఆర్థికంగా అండగా నిలిచారు.అనంతారం గ్రామానికి చెందిన భీపంగ యశ్వంత్ నీట్‌లో 1301 ర్యాంకు సాధించి ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు పొందారు. అదే గ్రామానికి చెందిన మామిడి ఇందు నీట్‌లో 10,150 ర్యాంకు సాధించి గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. నిరుపేద కుటుంబాలకు చెందినప్పటికీ కష్టపడి చదివి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష అయిన నీట్‌లో మంచి ర్యాం కులు సాధించి వైద్య విద్యలో అడుగుపెట్టడం పట్ల డాక్టర్ దంపతులు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ డాక్టర్ మిన్న శివరామకృష్ణ, డాక్టర్ విజయలక్ష్మి ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున మొత్తం రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. దీంతో పాటు ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువులకు అవసరమైన పుస్తకాలను కూడా అందజేశారు. విద్యార్థులు వైద్య విద్యను ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా కొనసాగించాలనే ఉద ్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ మిన్న శివరామకృష్ణ, డాక్టర్ విజయలక్ష్మి మాట్లా డుతూ.. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రతిభతో ఉన్నత స్థాయికి ఎద గడం ఎంతో సంతో షంగా ఉందన్నారు.పేదరికం కారణంగా ప్రతిభా వంతులైన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో తమ వంతుగా సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. వైద్య విద్యను అభ్యసించడం అనేది ఎంతో ఖర్చుతో కూడు కున్న విషయమని, పుస్తకాలు, హాస్టల్, ఇతర విద్యా అవసరాలకు నిరంతరం ఖర్చులు ఉంటాయని పేర్కొ న్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమాజంలోని దాతలు, సేవా భావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి ప్రతిభా వంతులైన నిరుపేద విద్యార్థులకు అండగా నిలవాలని కోరారు.యశ్వంత్, ఇందు ఇద్దరూ వైద్య విద్యలో మరింత ముందుకు వెళ్లి మంచి వైద్యులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వారి విద్యకు తమ వంతు సహకారం ఇక్కడితో ముగియదని, ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో కూడా అవసరమైన సహాయ సహకా రాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని డాక్టర్ దంపతులు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన సహకారం అందించడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు.ఒక విద్యార్థి ఉన్నత విద్యను పూర్తి చేసి సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగడం వెనుక అనేకమంది సహకారం ఉంటుందని, అందువల్ల విద్యార్థులకు అవసరమైన సమయంలో చేయూత అందించడం ఎంతో విలువైనదని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత విద్యను కొనసాగించలేని విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్య దంపతులు అందించిన ఆర్థిక సహాయం, పుస్తకాలతో విద్యార్థులు, వారి తల్లిదం( డులు ఆనందం వ్యక్తం చేశారు. తమ కుటుం బ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని వైద్య విద్యకు అండగా నిలిచిన డాక్టర్ మిన్న శివరామకృష్ణ, డాక్టర్ విజయ ౹లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మ కాన్ని నిలబెట్టుకుంటూ ఎంబీబీఎస్ విద్యను విజయ వంతంగా పూర్తి చేసి భవిష్యత్తులో నిర ౹పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని విద్యార్థులు పేర్కొన్నారు.నిరుపేద విద్యార్థుల వైద్య విద్యకు ఆర్థిక సహాయం అందిస్తూ, పుస్తకాలను అందించి ప్రోత్సహించిన డాక్టర్ దంపతుల సేవాభా వాన్ని పలువురు అభినందించారు. వైద్య వృత్తితో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలు స్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తించడం ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## వృక్షశాస్త్రం విభాగంలో డాక్టరేట్ సాధించిన పంగ రాజేశంకు సన్మానం



జగిత్యాల, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):

ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్ర విభాగంలో డాక్టరేట్ పొందిన పంగ రాజేశంను శనివారం పలువురు ఘనంగా సన్మానించారు. ఈ నెల 8న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 85 వ కాన్వొకేషన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ యూనివర్సిటీ ఛాన్సలర్ చేతుల మీదుగా రాజేశం డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ప్రొఫెసర్ రమాదేవి పర్యవేక్షణలో ఆయన పీహెచ్‌డీ పూర్తి చేశారు. మహారాష్ట్రలో జరిగిన అంతర్జాతీయ సెమినార్‌తో పాటు పలు వేబినార్స్ గూగుల్ మీట్ సెమినార్లలో పరిశోధన పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో నెల్లుట్ల ప్రభాకర్ రేభాష్ మల్లయ్య పసుల గంగాధర్ బర్ల గంగాధర్ గంధం భూమా గంగారాం నెల్లుట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ గవర్నర్ వైస్ ఛాన్సలర్‌తో పాటు తన గైడ్ ప్రొఫెసర్ రమాదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాజీ మార్గమే రాజా మార్గము: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్




కొత్తగూడెం, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):

రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ కుదరదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల కాలం, ధనం ఆదా అవుతాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కక్షిదారులు పరస్పర అంగీకారంతో వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన వేదికని పేర్కొన్నారు. లోక్ అదాలత్ లో తీసుకునే నిర్ణయానికి ఎలాంటి అప్పీల్ ఉండదని, దీని ద్వారా ఇరువర్గాల మధ్య సామరస్యం పెరుగుతుందని తెలిపారు. అనంతరం రాజీ కుదిరిన బాధితులకు అవార్డు కాపీలను అందజేశారు. కక్షిదారులకు ఎస్బీఐ బ్యాంకు వారి సౌజన్యంతో పులిహోర మరియు మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్, బి. రవికుమార్, వి. వినయ్ కుమార్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. కిరణ్ ముదుల్కర్, నోడల్ ఆఫీసర్ రాఘవయ్య, న్యాయవాదులు, బ్యాంకు ప్రతినిధులు, కక్షిదారులు, ట్రాఫిక్ ఎస్ఐ, సిబ్బంది, కోర్టు పీసీలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దాయిపల్లిలో ఉచిత వైద్య శిబిరం




తెలంగాణ పత్రిక , సెప్టెంబర్ 12 కామారెడ్డి ప్రతినిధి:

రాజంపేట మండలంలోని పెద్దాయిపల్లి గ్రామ పంచాయతీ కార్యాల యం వద్ద శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కంశెట్టి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో గ్రామస్థ లకు వైరల్ జ్వరాలు, రక్తపోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ సౌందర్య, పాలకవర్గ సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ భవనానికి నేడు ముఖ్యమంత్రిచే భూమి పూజ

**-ఆర్యవైశ్య సంఘం ప్రతినిధి బా శెట్టి నాగేష్**

కామారెడ్డి ,సెప్టెంబర్12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



హైదరాబాద్ ఉప్పల్ బగాయత్ లో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్యులకు కేటాయించిన స్థలంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిచే భూమి పూజ, మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ అమరవాది లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో శంకుస్థాపన,శ్రీనివాస కళ్యాణం జరుపబడును, ఆర్యవైశు ్యల ఎన్నో సంవత్సరాల కల ప్రస్తుతం నెరవేరుతుంది, ఇట్టి సమావేశానికి తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు శ్రీ కైలాస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సభ్యులందరూ హాజరు కాగలరని తెలంగాణ రాష్ట్ర రాజకీయ కార్యదర్శి భాశెట్టి నాగేశ్వర్ తెలిపారు.

# తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12

సెప్టెంబర్ 27 28 తేదీలలో హైదరాబాద్ నగరంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్, సీనియర్ నాయకులు ధర్మ పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభల బ్రోచర్ను శనివారం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆవిష్కరించి, వారు మాట్లాడుతూ హైదరాబాదులో జరుగుతున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తాను నాయక్ నంగారా ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా మహాసభల సందర్భంగా గిరిజన సంప్రదాయ, సాంస్కృతి కార్యక్రమాలను తా ను నాయక్ పేరిట నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటూ ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా గిరిజన సంఘం మహాసభలో చర్చించి భవిష్యత్తు ఉద్యమానికి రూపకల్ప న చేయనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గిరిజన ప్రజలను ఐక్యంగా సంఘటిత పరిచి భవిష్యత్తులో వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షణ్ముఖ, జిల్లా నాయకులు తేజావత్ వెంకన్న, భూక్య రమేష్,, గుగులోత్ జగన్, సత్యభాయి, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణకు పిలుపు

**-ముతూట్ ఫిన్‌కార్ప్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ...**
**-పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని మేనేజర్ సంతోష్ పిలుపు..**



తెలంగాణ పత్రిక । కల్వకుర్తి ప్రతినిధి । సెప్టెంబర్ 12

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముతూట్ ఫిన్‌కార్ప్ యాజమాన్యం ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్వకుర్తి పాలమూరు చౌరస్తా వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రజలకు మట్టి గణనాథుల విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందుకు బదులుగా మట్టి గణపతి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని తెలిపారు.ప్రజలందరూ మట్టి గణపతి విగ్రహాలను వినియోగించి పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని సంతోష్ కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు పవన్, ఆంజనేయులు, నరేందర్, శంకర్, వెంకటేష్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు. వార్తను మరింత సంక్షిప్తంగా రాయండి శీర్షికను మరింత ఆకర్షణీయంగా మార్చండి మేనేజర్ సందేశాన్ని బలంగా చూపండి

# జిఎం కార్యాలయము నందు మట్టి వినాయక విగ్రహ ప్రతిమల పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12





కొత్తగూడెం ఏరియా లోని జనరల్ మేనేజర్ కార్యాల యము నందు మట్టి వినాయక విగ్రహ ప్రతిమల పంపిణీ కార్యక్రమమును నిర్వహించడం జరిగినది. ఈ మట్టి వినాయక విగ్రహ ప్రతిమల పంపిణీ కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ హాజరుకావడమైనది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ ముందుగా ఉద్యోగులం దరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ పర్యావరణము పరిరక్షించుకోవడం మన అందరి ప్రాధమిక బాధ్యత అని అందులో భాగంగా ఈ మట్టి ప్రతిమలను ఉద్యోగులకు అందజేయడం జరుగుతు ందని కావున ఉద్యోగులందరూ ఈ విషయాన్ని గమనించి మట్టి వినాయక విగ్రహ ప్రతిమలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకొని వినాయక చవితి పండుగను జరుపుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎంతో పాటు ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ ఓ టు జిఎం ఎం. గోవింద రావు , ఇతర విభాగల అధిపతులు, అధికారులు జిఎం కార్యాలయంలో పనిచేయు ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

**-బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.**

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 12.





గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల నేతాజీ నగర్ కాలనీలో మట్టి వినాయకులు పంపిణీ: కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, జిహెచ్ఎంసి అధికారులు ఆనంద్ డిఈఈ, సూపర్వైజర్ భరత్, రాందాస్ సూపర్వైజర్, వారి సహకారంతో మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం కాలనీ ప్రజలకు అవగాహన కలిగించిన బేరి రామచందర్ యాదవ్. ప్లాస్టర్ ప్యారేజ్ వంటి రసాయనాల రంగులతో తయారుచేసిన వినాయకుల విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణం లో కాలుష్యం చాలా పెరిగిపోతుంది. పాస్టర్ ప్యాలెస్ రసాయనాల రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా చెరువు నీళ్ళు కలుషితమై నీటి లోని జలచరాలు మరియు పశువులు ఆ నీళ్లు తాగి చనిపోతున్నాయి. పశుపక్షాదులకు నష్టం జరుగుతుంది. కాబట్టి మనందరం మట్టి వినాయకులకు పూజిద్దాం పర్యవరణాన్ని కాపాడుదాం. రాబోయే తరానికి మంచి నీరు మంచి గాలి మంచి వాతావరణం మంచి సొసైటీ అందియాలని ఇది మన అందరి బాధ్యత మనందరం ఐక్యమత్యంతో ఈ యొక్క మహా యజ్ఞంలో భాగస్వామ్యం కావాలి మట్టి వినాయకులనే పూజించాలి. జై బోలో గణేష్ మహరాజ్ కీ జై అంటూ అందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, ఎన్ ఎన్ రెడ్డి బోటిక్ టెక్స్టైల్స్ ప్రొప్రైటర్ కుషన్ రెడ్డి, బీసీ కులాల ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, శేరిలింగంపల్లి ముదిరాజ్ సంఘం ఇన్చార్జి కొత్త మనోజ్, మార్వాడి శంకర్, నరేష్, సురేష్ నాయక్, రంగస్వామి, బేరి చంద్రశేఖర్ యాదవ్, కృష్ణ గౌడ్, అశోక్, మరియు కాలనీ పెద్దలు యువజన నాయకులు పాల్గొన్నారు

# కరెంటు కోతలు..! అన్నదాత రోతలు

**-ఖరీఫ్ లోనే కష్టాల పాలు..**
**-ప్రభుత్వం తీరుపై రైతుల అసంతృప్తి**

పాపన్నపేట, సెప్టెంబర్ 12:(తెలంగాణ పత్రిక)



వర్షాలు లేక పంటలను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతున్న రైతులకు అప్రకటిత విద్యుత్ కోతలు మరిన్ని కష్టాలను తెచ్చి పెడుతున్నాయి. పాపన్నపేట మండల వ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతుండ టంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం ఐదు గంటలకు రావాల్సిన విద్యుత్ ఇలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆలస్యమవుతూ, కొన్ని ప్రాంతాల్లో ఏడు గంటల తర్వాతనే సరఫరా అవుతోందని రైతులు వాపోతున్నారు. దీంతో బోర్లపై ఆధారపడిన రైతులు పంటలకు నీరు అందించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో 20 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చినా.. ప్రస్తుతం కనీసం 12 గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితితో సాగు పనులకు ఆటంకం ఏర్పడుతోందని, అప్రకటిత కోతలను నివారించి పంటలను కాపాడుకునేలా నిరంతరాయ విద్యుత్ అందించాలని రైతుల కోరుతున్నారు.

**-కోతలు విధించకుండా కరెంటివ్వండి-రైతు సాయిలు**

ఉదయాన్నే నాలుగు గంటలకు పొలం వద్దకు చేరుకున్న ఏడు గంటల వరకు కరెంటు రాలేదు. ఇలాంటి కోతలు విధించకుండా కరెంటు ఇవ్వాలని కుర్తివాడకు చెందిన రైతు సాయిలు అధికారులను కోరుతున్నారు.

**-ఏఈ వివరణ:**

విద్యుత్ పోతలపై పాపన్నపేట విద్యుత్ శాఖ ఏఈ నర్సింలును సంప్రదించగా.. ఎగువ నుంచి సరఫరా తగ్గిందని, ఆ మేరకే రైతులకు విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు

# గ్రామ ప్రజలకు తాగునీరు అందించడమే లక్ష్యం.. సర్పంచ్ మల్లుగారి పద్మ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని 9 15 వార్డులల్లో ప్రజల తాగునీరు అవసరాల కోసం బోర్‌వెల్ డ్రిల్లింగ్ పనులకు శనివారం రోజున సర్పంచ్ మల్లుగారి పద్మ కొబ్బరికాయ కొట్టి బోర్ డ్రిల్లింగ్ ప్రారంభించారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మాగ్రామ ప్రజల తాగునీటి సమస్యను తెలుసుకొని అడగగానే తాగునీటి సౌకర్యం మెరుగు పరిచేందుకు సహకారం అందించిన రాష్ట్ర వక్ఫ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ కలెక్టర్ కు జిల్లా ఇరిగేషన్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి వార్డు సభ్యులు అక్కపెల్లి శిరీష సాధకా వేగం తోపాటు ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు

# స్మార్ట్ కార్డులతో ఒరిగేది ఏమిటి

**-బీజేపీ నాయకులు తాటివార్ రమేష్**

ముధోల్:12సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ దుకా ణాల్లో నూతనంగా స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తుంది. కానీ ఈ స్మార్ట్ కార్డులతో ఒరిగేది ఏంటని మండల బిజెపి యువ నాయకులు తాటివా ర్ రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మట్టాడారు.ఇప్పటికే రేషన్ సరుకులు పొందేందుకు లబ్ధి దారులకు కార్డులు రేషన్ డీలర్లు, నాయకులు అందజేస్తున్నారు. ఉన్న పాత రేషన్ కార్డు ప్రమాణి కమైనప్పటికీ స్మార్ట్ కార్డులు తీసుకురావడం వల్ల రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి మార్పు వస్తుం దా,పేద కుటుంబాలకు అదనంగా ఏమైనా సౌకర్యాలు అందుతాయా అంటూ ప్రభుత్వానికి డిమా ండ్ చేశారు. స్మార్ట్ కార్డుల వల్ల నిజంగా ప్రయోజనం ఉంటే వాటి వినియోగ విధానం, అదనపు సేవలు, లబ్ధి దారులకు కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజా ధనం వినియోగిస్తున్న ప్రతి కార్య క్రమంపై ప్రజలకు జవాబుదారీతనం ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డుల కోసం కోట్లాది రూపా యలు ఖర్చు చేయడం సరికాద న్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలను మభ్యపెడుతుం దన్నారు. ఎన్నికల్లో వచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తుం ద న్నారు.పేదల కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయి వారికి ఉపయోగపడేలా ఉండాలని కేవలం కార్డులు పంపిణీ చేశామని చెప్పుకోవడం కంటే, ఆ కార్డుల ద్వారా లబ్ధిదారులకు ఏలాంటి ప్రయోజనం అందుతుం దోనన్నారు. ప్రజాధనం వృథా కాకుండా ప్రభుత్వ పథకాల అమలులో అవసరం, ప్రయోజనం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.